ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 06, సెప్టెంబర్ 2024 16 పేజీలు





# రైతులకు అండగా ఉండి ఆదుకుంటాం

వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి తుమ్మల

16వ పేజీలో...

# గర్జించిన గన్నులు









## ఏజెన్సీలో భారీ ఎన్ కౌంటర్

కరకగూడెం,ప్రభాతవార్త : తుపాకుల మోతలతోనే గురువారం ఏజెన్సీ నిద్దురలేవాల్సి వచ్చింది. తెలతెలవారుతుండగానే భారీ ఎన్కౌంటర్ వార్త పల్లెలకు చేరింది. పోలీసులకు మావోలకు నడుమ జరిగిన భీకర కాల్పుల్లో రఘునాథపాలెం అటవీ ప్రాంతం రక్తపు చరిత్రను లిఖించుకుంది. సుదీర్ఘ కాలం తర్వాత మన్యం అడవుల్లో మళ్లీ అలజడి చోటుచేసుకోవడంతో ప్రజానీకం ఉలిక్కిపడింది. కరకగూడెం మండలం రఘునాథపాలెం శివారు అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు నేత లచ్చన్నతో సహా ఆరుగురు మృతి చెందగా ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. ఈ ఘటనకు ప్రతీకారం తీర్చుకుంటామని మావోయిస్టు పార్టీ హెచ్చరించింది. ఎన్ కౌంటర్ కు నిరసనగా ఈ నెల 9న బంద్ కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించింది.

2వ పేజీలో...

- రఘునాథపాలెం అడవుల్లో హెూరాహెూరీ కాల్పులు
- ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోల మృతి
- ఇద్దరు పోలీసులకూ గాయాలు
- మంత్రులే బాధ్యత వహించాలన్న మావోలు
- ఈ నెల 9 న బంద్‌కు పిలుపు

## నెత్తిటి బాకీ తప్పదు

-ప్రతికారం తీర్చుకుంటాం
-మావోయిస్టు బీకే-ఏఎస్ఆర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజద్

వివరాలు 2 లో..

చర్ల, ప్రభాతవార్త : మావోయిస్టు పార్టీకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యానికే పరిమితం అయిన ఎన్‌కౌంటర్లు తాజాగా తెలంగాణ ప్రాంతంలో చోటుచేసుకోవడం సంచలనం రేకెత్తించింది. దండకారణ్యంలో వరుసగా జరిగిన ఎన్‌కౌంటర్లలో అనేకమంది మావోలు నేలకొరిగారు. ఛత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్ల నుంచి ఇంకా తేరుకోని మావోయిస్టు పార్టీకు తాజాగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో





# ఖమ్మంలో కాకపుట్టిస్తున్న.. బురద రాజకీయం





2 లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : అన్ని రాజకీయాలు కామనైపోయాయి. ఇప్పుడు లెటెస్ట్‌గా వరద రాజకీయాలు ఆరంభం అయింది. అంతటితో ఆగకుండా ఒకరిపై ఒకరు దాడులు,ప్రతిదాడులకు దిగే స్టేజికి చేరిపోయారు. వరదల్లో బాధితుల కొట్టుమిట్టాడుతుంటే రాజకీయ నేతలు మాత్రం వరదలను రాజకీయంగా మలుచుకుంటున్నారు. ఎవరి నోట విన్న ఇప్పుడు బురద రాజకీయం గురించే చర్చ జరుగుతుంది. సర్వం కోల్పోయి కంటి మీద కునుకులేకుండా ఉన్న ఆస్తులు మున్నేరు పాలై తింటానికి గుక్కెడు అన్నం లేక జనం అలమటిస్తుంటే రాజకీయ నాయకులు మాత్రం బురద రాజకీయంలో మునిగి తెలుతున్నారు.

- ఇప్పడు అందరి చూపు ఖమ్మం వైపే
- ఖమ్మంకు క్యూ కడుతున్న లీడర్లు
- సహాయక చర్యల్లో యంత్రాంగం
- ఇంకా తేరుకోని వరద బాధితులు



## అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం..

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

16 లో..

## వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించిన.. ఎన్‌డీఆర్ఎస్ బృందం



16 లో..

# ఖమ్మంలో కాక పుట్టిస్తున్న బురద రాజకీయం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రం మొత్తం ఇప్పుడు ఖమ్మం వైపు చూస్తుంది. ఓట్లు ఇప్పుడు లేనప్పటికీ అంతకంటే వేడి మున్నేరు బురద రాజకీయంలో సెగలు కక్కుతోంది. రాజకీయ నేతల ఎత్తులు పైఎత్తులతో జనం హౌరా అంటున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన మంత్రివర్గ సహచర బృందంలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాలోనే ఉన్నారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గంలోనే వరద తాకిడి ఎక్కువై బాధితులు ఆయా నియోజకవర్గంలోనే ఎక్కువగా ఉన్నారు. కనువిని ఎరగని రీతిలో గత వంద సంవత్సరాల కాలంలో ఎన్నడూ రానటువంటి అతి తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం కురిసి జనాన్ని అతలాకుతలం చేసింది.

**మాజీ మంత్రి అజయ్‌కుమార్ పనులు గట్లాగే ఉంటాయి...?**

ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంత్రిగా ఉండగా ప్రకాష్‌నగర్ బ్రిడ్జి వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు ఆఘమేఘాల మీద చేపట్టారు. చేసే పని మంచిదై ఉండవచ్చు కానీ వెనుక ముందు ఆలోచించాలి కదా..? కానీ అటువంటిది అక్కడ ఏమి లేదని భారీ వర్షాలకు బ్యాక్ వాటర్ వెనుకకు వచ్చి ప్రకాష్‌నగర్, కోట నారాయణపురం, మోతీనగర్, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతాలు టీచర్స్ కాలనీ,స్మశాన వాటిక ప్రాంతాలు సుందరయ్య నగర్, బొక్కలగడ్డ ఏరియా ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని ప్రాంతాలకు వరద వెనుకకు వ్యాప్తి చెంది నివాస గృహాల్లోకి భారీగా వరద నీరు వచ్చింది. అక్కడ చెక్ డ్యామ్ ఎత్తు తగ్గించి ఉంటే ఇంత నష్టం వచ్చేది కాదని జనం ఆవేదన. మరో ఘటన కూడా ఇంచుమించు ఇలానే ఉంది. లకారం చెరువు సుందరీకరణ కోసం ట్యాంక్‌బండ్ నిర్మించడం ప్రజలకు మంచిదే కావచ్చు..? కానీ ముందు వెనుక ఆలోచించకుండా ఎగువ నుంచి దాదాపు బల్లేపల్లి, ఖానాపురం మీదుగా ఎన్‌ఎస్‌పి చాప్టా కింద నుంచి న్యూ విజన్ స్కూల్ మీదుగా వచ్చే వరద లకారం ట్యాంక్‌బండ్, గొరిల్లా మినీ ట్యాంక్‌బండ్ మధ్యలో ఉన్న చిన్న వాగు నుంచి అతి చిన్న అలుగు ద్వారా దిగువకు వరద నీళ్లుపోలేక భారీ వరదలు రావడంతో కరకట్ట చుట్టూ వ్యాపించి ఉన్న వరద బయటకు త్వరగా వెళ్లలేక బ్యాక్ వాటర్ తన్నడంతో ఒకటి నుంచి పదహారు వరకు ఉన్న కవిరాజ్‌నగర్ కాలనీలు నీట మునిగాయి. దీనికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమారే కారణమని ప్రజలు చర్చించుకుంటున్నారు. లకారం ట్యాంక్‌బండ్‌కు ఆనకట్ట పక్కన వరద నీరు వెళ్లేందుకు సరైన చర్యలు చేపట్టి ఉండి ఉంటే, అదే విధంగా ప్రకాష్‌నగర్ బ్రిడ్జి వద్ద చెక్‌డ్యామ్ ఎత్తు తగ్గించి ఉంటే నేడు ప్రజలకు ఇంత ఆస్తినష్టం వాటిల్లి ఉండేది కాదని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మంత్రులు, బీజేపి నేతలు, ఇతర పార్టీల శ్రేణులు దుమ్మెత్తి పోస్తున్నారు.

**- కేంద్రం నిధులు మంజూరు చేసి జనంను ఆదుకోవాలి - కాంగ్రెస్ మంత్రులు**

వరదలు విపరీతంగా వచ్చి జనంను అతలాకుతలం చేసి తీవ్ర ఆస్తినష్టానికి గురిచేశాయని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.5438 కోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు డిమాండ్ చేశారు.ప్రాథమిక అంచనా ప్రకారం లక్షన్నర ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని,తమ పూర్తి సర్వే చేస్తే అది నాలుగు లక్షల ఎకరాల పంట నష్టం జరిగి ఉంటుందని తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రోడ్లు ధ్వంసం అయ్యాయని, గృహాలు నేలమట్టం అయ్యాయని ఇంట్లో ఉన్న వస్తువులు కొట్టుకుపోయాయని సర్వం కోల్పోయి జనం నిరాశ్రయులయ్యారని వారిని ఆదుకోవాల్సిన అవసరం తక్షణంగా కేంద్రం రూ.2వేలకోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. జరిగిన నష్టాన్ని ఇప్పటికిప్పుడు అంచనా వేయలేమని రాష్ట్రంలో 32 మంది చనిపోయారని అనేక పశువులు,మేకలు, గొర్రెలు, చనిపోయాయని అన్ని రంగాల్లో నష్టం వాటిల్లిందని మంత్రులు గగ్గోలు పెట్టారు. ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం నిధులు విడుదల చేయాలని తమ వంతు సహాయకంగా రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు కంటికి నిద్రలేకుండా పనులు చేపడుతున్నామని అధికార యంత్రాంగాన్ని పరివాహక ప్రాంతాల్లోనే దింపి ప్రజల యోగక్షేమాల కోసం పాటుపడుతున్నామని నిత్యం ప్రకటిస్తున్నారు.

**- రాష్ట్రం వద్దే రూ.13వేల కోట్లు కేంద్రం నిధులు ఉన్నాయి - బిజెపి నేతలు**

వరదలు రావడం దురదృష్టకరమని గత బిఆర్ఎస్ ప్రభుత్వం గాని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గాని, ప్రజలకు చేసిన పని ఏమి లేదని జనాన్ని ముంచడంకోసమే అడ్డగోలుగా పనులు చేసి మున్నేరులో జనాన్ని ముంచేశారని బిజెపి ఖమ్మం పార్లమెంట్ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోదరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఇతర పార్టీ నేతలు ఆ రెండు పార్టీల పనితీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. ప్రస్తుతం వరదల వల్ల వాటిల్లిన నష్టాన్ని జరిగిన పరిణామాన్ని జరుగుతున్నచర్యలపై ఎప్పటికప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి సమాచారాన్ని తెలుసుకుంటున్నారని, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులకు ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారని బిజెపి నేతలు వెల్లడిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని రూ.5438కోట్లు కావాలని కోరడంలో తప్పేమి లేదని, కానీ రాష్ట్రం వద్దనే కేంద్రం నిధులు రూ.1300పైచిలుకు నిధులు ఉన్నాయని వాటిని వరద బాధితులకు, ముంపు ప్రాంతాల అభివృద్ధికి సక్రమంగా వినియోగించాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తున్నారు. మీరు చేయాల్సిన పనులు మీరు చేయండి అది మీ బాధ్యత. కేంద్రం ఏం చేయాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, హోంమంత్రి అమిత్‌షాలకు బాగా తెలుసని కాంగ్రెస్ మంత్రులకు చురకలు వేస్తున్నారు.

ఖమ్మం జిల్లాలో సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వారి వంతుగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు తక్షణమే స్పందించి ముంపు ప్రాంత ప్రజలను ఆదుకోవాలని మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలని, తక్షణ సహాయం కింద వరద బాధితులకు నిధులు అందించి వారికి అండగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

**- ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు -**

ఖమ్మంలోని రాజీవ్‌గృహకల్ప, వెంకటేశ్వరనగర్, బొక్కలగడ్డ ఏరియా, మోతీనగర్, ప్రకాష్‌నగర్, టీచర్స్ కాలనీ, జలగంనగర్, కోటనారాయణపురం, చెరువుబజార్, కవిరాజ్‌నగర్ తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. జిల్లాలోని అన్ని మండలాల నుంచి ట్రాక్టర్లు, ట్యాంకర్లు తెప్పించి పారిశుద్ధ్య కార్మికుల చేత రోడ్ల వెంట ఉన్న చెత్త చెదారాన్ని తొలగిస్తూ సహాయకచర్యలు చేపడుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు, ముమ్మరంగా విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారు.త్రాగునీటి సరఫరా కోసం సిబ్బంది శ్రమిస్తున్నారు. అయినా కూడా ప్రజలకు మెరుగైన సహాయక చర్యలు జరగకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వచంద సంస్థలు ఇతర వ్యాపార వర్గాలు, స్వచ్ఛందంగా తరలివచ్చి నిరాశ్రయులైన బాధితులకు భోజన వసతి కల్పించి వారికి తోచిన రీతిలో సహాయాన్ని అందిస్తున్నారు. కనివిని ఎరుగని రీతిలో జరిగిన నష్టాన్ని ఇప్పటికిప్పుడు పూడ్చలేక పోయినప్పటికీ బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాల్సిన సమయం ఇది. రాజీవ్‌గృహ కల్ప భవనాలు శిధిలమై ఉన్నాయి. ఇప్పటికే వరద దెబ్బకి కకావికలమైన ప్రజలకు వరద ప్రభావంతో గృహాలు తడిసి ఏ క్షణాన కూలిపోతాయోనన్నా భయం వారిని వెంటాడుతున్నాయి. వీరికి తక్షణమే నూతన గృహాలు నిర్మించి బాధితులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- ఒక్కొక్కరిగా ఖమ్మంకు మంత్రులు క్యూ కడుతున్నారు -**

వరదల దాటికి ఖమ్మం ప్రజలు కకావికలమై పోయారు. ఉదయం పూట వరదలు రావడంతో ప్రజలు తేరుకొని డాబాలపైకి కొందరు రోడ్ల వెంట పరుగులు తీసి మరికొందరు తమ ప్రాణాలను కాపాడుకున్నారు. కట్టుబట్టలతో ఇంటిని వదిలి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భవనాల పైకి ఎక్కారు. ఉదయం నుండి మరసటి రోజు వరకు కూడా వరద తాకిడి తీవ్ర స్థాయిలో ఉండటంతో తినడానికి తిండిలేక ఉన్న విలువైన వస్తువులన్నీ మున్నేరు పాలై, పై నుండి కురుస్తున్న వర్షానికి తడిసి ముద్దయి ప్రాణాల్లో గాల్లో తేలినంత పనైంది. ఇటువంటి విపత్కర పరిస్థితి గతంలో ఎన్నడూ రానప్పటికీ అదృష్టవశాత్తు వరదలు పగటిపూట వచ్చాయి కాబట్టి ప్రాణనష్టం జరగలేదు. అదే అర్ధరాత్రి వరదలు ఇంట్లోకి ప్రవహించి ఉంటే ప్రాణనష్టం ఏ స్థాయిలో ఉండేదో ఊహిస్తేనే గుండె బరువెక్కె పరిస్థితులు లేకపోలేదు. జరిగిన పరిణామాలపై వరద బాధితులను ఓదార్చేందుకు ముఖ్యమంత్రితో మొదలుకొని కేంద్ర మంత్రుల వరకు ఖమ్మంకు క్యూకడుతూ పరామర్శ కోసం పయనమయ్యారు. బాధితులకు ఏ మేరకు సహాయం చేస్తారో ఏమోగాని ఒకరిపై ఒకరు ఒక పార్టీపై మరొకరు బురదరాజకీయం చేస్తూ కాకపుట్టిస్తున్నారు. అంతిమంగా ప్రజలను ఎవరు ఆదుకుంటారో వారు వెంట ఎవరు ఉంటారో వారినే ప్రజలు ఆదరిస్తారు అన్న అంశాన్ని లీడర్స్ మర్చిపోకూడదు జర పైలంగా ఉండండి ప్రజలను ఆదుకోండి. తస్మాత్ జాగ్రత్తా....

# గర్జించిన గన్నులు

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాద్రి జిల్లా అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం కాల్పుల మోత మోగింది. కరకగూడెం మండలం రఘునాథపాలెం శివారులో గ్రేహౌండ్స్ పోలీసులు,మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళలు సహా,నలుగురు నిషేధిత మావోయిస్ట్‌పార్టీకి చెందిన మావోయిస్టులు మృతి చెందారు. ఘటనకు సంబంధించి పోలీస్‌శాఖ విడుదల చేసిన ప్రకటన ఇలా ఉంది. సాధారణ కూంబింగ్‌లో భాగంగా కరకగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న గ్రేహౌండ్స్ సిబ్బందికి తారసపడ్డ మావోయిస్టులు పోలీసు హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కాల్పులు ప్రారంభించింది. పోలీస్‌శాఖ ప్రాణ రక్షణకోసం జరిపిన ఎదురు కాల్పుల్లో ఆరుగురుమావోలు మృతిచెందారు.మావోల నుంచి కాల్పులు ఆగిన అనంతరం సంఘటన స్థలంలో ఆలీవ్ గ్రీన్ దుస్తులతో మృతి చెందిన ఆరుగురు వ్యక్తులను గ్రేహౌండ్స్ దళాలు గుర్తించాయి.వీరిలో ఇద్దరు మహిళలతోపాటు 4గురు మావోలు మృతి చెందినట్లు గుర్తించారు.కాల్పుల్లో గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన ఇరువురు కానిస్టేబుల్లు గాయాలపాలయ్యారు.క్షతగాత్రులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోలు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లాల డివిజన్ కమిటీకి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.సంఘటన స్థలంలో మృతి చెందిన మావో దళానికి చెందిన 2 ఏకే 47,1 ఎస్ఎల్ఆర్,303 రైఫిల్‌తోపాటు ఒక పిస్టల్ మ్యాగ్జిన్,రెండు లైవ్ కిట్లు,బ్యాగులు,స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి రోహిత్‌రాజు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.మృతుల వివరాలు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

**రఘునాథపాలేం ఎన్‌కౌంటర్‌కు పోలీసులే బాధ్యత వహించాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రఘునాథపాలెంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుపార్టీ స్పందించింది. ఈ మేరకు ఆపార్టీ భద్రాద్రి కొత్తగూడెం,అల్లూరిసీతారామరాజు డివిజన్ కమిటీ పేరిట పార్టీ అగ్రనేత ఆజాద్ ఒక లేఖను విడుదల చేశారు.ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయిగూడెం గ్రామానికి చెందిన డివిజన్ కమిటీ సభ్యుడు లచ్చన్న,సతీమణి తులసి మణుగూరు ఏరియా కమాండర్ రాము,(పాల్వంచ)ఏటపాకకు చెందిన పార్టీ సభ్యురాలు కోసి పార్టీ సభ్యులు గంగాల్ సీనియర్ సభ్యులు దుర్గేశ్ విల్ల తోపాటుగా మరో గ్రామస్తుడు కూడా మృతి చెందటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ నిర్మూలనకోసం ఆపరేషన్ కగార్ పేరుతో పోటీ ఎన్‌కౌంటర్ నిర్వహిస్తున్నాయని రెండు ప్రభుత్వాలు బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో చేస్తున్న హత్యలను ఖండిస్తున్నామన్నారు.ముఖ్యంగా జిల్లాకు చెందిన మంత్రులు ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈనెల 9న జిల్లాబందును పిలుపు నిచ్చారు..

# నెత్తుటి బాకీ తప్పదు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ ఉనికి కోల్పోయిందని ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో తలదాచ్చుకుని అడపాదడపా సరిహద్దు ప్రాంతంలో అలజడులకు పాల్పడుతూ ఉనికి చాటుకుంటున్నారని పోలీసు ఉన్నతాధికారులు పలు సందర్భాల్లో వెల్లడించారు. సరిహద్దు ప్రాంతంలో మావోల కట్టడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన పూసుగుప్ప, వద్దిపేట, తిప్పాపురం, చెలిమెల, చెన్నాపురం ప్రాంతలలో బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టి నిఘాను కట్టుదిట్టం చేశారు. దీంతో ఈ ప్రాంతంలో మావోయిస్టుల అలజడి కొంతమేర తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ పట్టు కోల్పోతున్న తెలంగాణ ప్రాంతంలో పార్టీకి పూర్వవైభవం తీసుకు రావాలని చర్యలు చేపట్టింది. ఒకప్పుడు మావోయిస్టుకు కంచుకోటగా ఉన్న ప్రాంతాలలో పాగా వేసేందుకు పావులు కదిపింది. అందులో భాగంగా మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీలను ఏర్పాటు చేసింది. ఆయా కమిటీ సభ్యులు అడపాదడపా దండకారణ్యం నుంచి గోదావరి దాటి ఇల్లందు, గుండాల, మణుగూరు, పాల్వంచ అటవీ ప్రాంతం కేంద్రంగా చేసుకుని తమ కార్యకలాపాలు కొనసాగిస్తుంది. మావోయిస్టు పార్టీ మణుగూరు, పాల్వంచ ఏరియా కార్యదర్శి లచ్చన్న ఇల్లందు, గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి భద్రు నేతృత్వంలో పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని నిఘా వర్గాలు పసిగట్టాయి. గత కొంతకాలంగా నిఘాను కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో దామెరతోగు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో కూంబింగ్ చేపట్టిన పోలీసులకు మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో అప్పుడు భద్రు దళంలో దళసభ్యుడు అశోక్ మృతిచెందగా దళం తప్పించుకుంది. గోదావరి దాటి మావోయిస్టు పార్టీ కార్యకలాపాలపై నిరంతరం నిఘా వేసిన నిఘా వర్గాలకు బుధవారం కరకగూడెం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో



కూబింగ్ చేపట్టిన గ్రేహౌండ్స్ స్పెషల్ పార్టీ పోలీసులు బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మణుగూరు, పాల్వంచ, ఏరియా కమిటీ కార్యదర్శి కుంజా వీరన్న అలియాస్ లచ్చన్న, అతని భార్య పూనెం లక్ష్మీ తులసి, కొవ్వాసి రాము, పొడియం కోసయ్య (కోసి స్వగ్రామం చర్ల మండలం కొండెవాయి గ్రామం), దుర్గేస్‌లు మృతిచెందగా మరో మావోయిస్టు మాసయ్య తప్పించుకున్నట్లు తెలిసింది. అతని కోసం కూంబింగ్ జరుగుతున్నట్లు ఎస్పీ రోహిత్‌రాజ్ మీడియాకు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన కొద్దిసేపటికే మావోయిస్టు పార్టీ భద్రాద్రికొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట పత్రికలకు లేఖ విడుదల చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎటువంటి ఎన్‌కౌంటర్లకు ఆస్కారం ఉండదని ఈమేరకు లోపాయికార ఒప్పందాలు జరిగినట్లు ఊహాగానాలు వినిపించాయి. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన సాగిస్తుందని, ఈ పాలన ఎటువంటి ఎన్‌కౌంటర్లకు ఆస్కారం ఉండకపోవచ్చునని మావోయిస్టు పార్టీ మేధావులు భావించారు. ఇదే క్రమంలో కొంతకాలంగా స్తబ్దతగా ఉన్న ఈ ప్రాంతంలో నిల్సో రాధ హత్య దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. చర్ల మండలం చెన్నాపురం గ్రామ సమీపంలో ఆమెను హత్యచేసి ఆంధ్ర, ఒడిస్సా స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట లేఖ విడుదల చేసి పోలీసులకు సవాల్ విసిరినట్లు అయ్యింది. రాధ హత్య నేపథ్యంలో పోలీసు, మావోయిస్టుల మధ్య ప్రకటన వార్ నడిచింది. మావోయిస్టు చర్యతో రగిలిపోతున్న పోలీసులు రఘునాథపాలెం ఎదురుకాల్పులతో జవాబు చెప్పినట్లు అయ్యింది.

**-నెత్తుటి బాకీ తప్పదు .. ఆజాద్**

రఘునాదపాలెం ఎన్‌కౌంటర్‌కు ప్రభుత్వం జిల్లా ముగ్గురు మంత్రులు బాధ్యత వహించాలని మావోయిస్టు పార్టీ భద్రాద్రికొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ గురువారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. ఈ ఎన్‌కౌంటర్ బదులు తీర్చుకుంటామని నెత్తుటి బాకీ తప్పదన్నారు. రఘునాథపాలెం ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 9న జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్ అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వర్గాలు సహకరించాలని కోరారు.

## కిన్నెరసాని వరదలతో నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం ప్రకటించాలి

**-డిడిఆర్ఎఫ్ సిబ్బంది సేవలు భేష్**

**-కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ టౌన్,(ప్రభాతవార్త): కిన్నెరసాని వరదలతో నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ప్రకటించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని దంతల బోర్,



సంగం తదితర వరద ముంపు ప్రాంతాలలో అధికార యంత్రాంగంతో కలిసి కూనంనేని పర్యటించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి బాధిత రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార యంత్రాంగం తక్షణమే వరదల వల్ల వచ్చిన నష్టాన్ని తక్షణమే అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశించారు. ఇండ్లు, కోల్పోయిన పేదలకు పరిహారం, పక్కా గృహాల మంజూరికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కిన్నెరసాని ముర్రేడు వాగు వరదల్లో చిక్కుకున్న పశువుల కాపరులలో మిగిలిన ఒక్క వ్యక్తిని రక్షించేందుకు డిడిఆర్ఎఫ్ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని, సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి, సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డి.సుధాకర్, అధికారులు తహసిల్దార్ వివేక్, ఎంపీడీవో కే.విజయభాస్కర్, డీఈ. పీఆర్.రామకృష్ణ, ఎంపీవో బి.నారాయణ, ఇరిగేషన్ శాఖ ఏఈ మంగు, వ్యవసాయ అధికారి శంభోశంకర, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ రాజు, రూరల్ ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

రుద్రంపూర్ (ప్రభాతవార్త): మండలంలోని ధన్వాడ్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్




ప్రిన్సిపల్ జార్జిరెడ్డి బ్రదర్ అభిలాష్ విచ్చేశారు. అనంతరం ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఉపాధ్యాయులు ఆనందించేలా విద్యార్థుల చేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా టీచర్ 2.0 అనే పుస్తకమును ఉపాధ్యాయులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జార్జి రెడ్డి, అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని మహిళను అన్నం ఫౌండేషన్‌కు అప్పగింత

కల్లూరు, సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త): కల్లూరు మండల పరిధిలోని లక్ష్మాతండాకు చెందిన ధరావత్ యమునా గత కొన్ని రోజులుగా రహదారిపై అర్ధనగ్నంగా మతి స్థిమితం లేకుండా తిరుగుతుండటంతో కల్లూరు పోలీస్ సిబ్బంది, కృష్ణారెడ్డి, లక్ష్మి దంపతుల సహకారంతో అన్నం ఫౌండేషన్ వారికి రూ. 10 వేల ఆర్థిక సహాయంతో వైద్య నిమిత్తం అప్పగించారు. ప్రత్యేక వాహనంలో అన్నం ఫౌండేషన్ వారు శ్రీనివాసరావు వారి సిబ్బంది చంటిలు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షాకీర్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. కల్లూరు స్పెషల్ బ్రాంచి కృష్ణారెడ్డి ప్రత్యేకంగా స్పందించి ఖమ్మం ఫౌండేషన్‌కు వైద్యం నిమిత్తం అంబులెన్స్‌లో పంపించడం పట్ల గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర నుండి అక్రమ గంజాయి రవాణా

**- ముగురు నిందితులు నుండి 88 కేజీలు**

**- వివి పాలెంలో స్వాధీనం**

రఘునాథపాలెం సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త) : మహారాష్ట్ర నుండి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముగురు నిందితులు నుండి 88 కేజీలు స్వాధీనం చేసుకున్న సంఘటన ఇది రఘునాథపాలెం సిఐ ఉస్మాన్‌షరీఫ్ కథనం ప్రకారం పోలీసుకందిన విశ్వసనీయ సమాచారాన్ని పురస్కరించుకొని వివి పాలెం వద్ద అట్టి గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఓ కారులో రవాణా చేస్తూ ఉన్న గంజాయిని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్ చేశారు. మహారాష్ట్రకి చెందిన ఆకాశ్, మహదేవ్‌పవర్, రాహుల్‌ఇంగిలే, నారాయణ్ శాంతారామ్‌చౌదరి అనే ముగురు నిందితులు పోలీసుల తనిఖీల్లో పట్టుపడ్డారు. ఈ ముగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి నుండి మహారాష్ట్ర కి చెందిన షేక్ ఆస్పాక్, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన చైనా అను వ్యక్తుల సహకారంతో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు అనంతరం నార్కోటిక్ చట్ట కింద కేసు నమోదు చేశారు.

## అశ్రునయనాలతో బసవనారాయణకు అంతిమ వీడ్కోలు

**- ఉమ్మడి జిల్లా నుంచి భారీగా తరలివచ్చిన ప్రముఖులు**

**- మంత్రి తుమ్మల, ఎంపీ రఘురామరెడ్డి నివాళులు**

రఘునాథపాలెం సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త) : రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన తెదేపా జిల్లా తొలి అధ్యక్షుడు కుతుంబాక బసవనారాయణకు గురువారం అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. వయోభారంతో హైద్రాబాద్‌లో ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన ఆయన పార్థివ దేహన్ని స్వగ్రామానికి తరలించిన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తెదేపా నాయకులు కార్యకర్తలు హాజరై ఘనంగా నివాళులర్పించారు. వి.వెంకటాయపాలెం తొలి సొసైటీ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన 1982లో ఎన్టి రామారావు స్థాపించిన తెదేపాలో చేరి తొలిసారి 1983లో ఖమ్మం శాసనసభకు పోటీచేశారు. బసవ నారాయణ మృతి చెందిన వార్త తెలుసుకున్న వందలాదిమంది రాజకీయాలకతీతంగా గ్రామానికి చేరుకొని అంత్యక్రియలలో పాల్గొన్నారు. మృత దేహన్ని బసవనారాయణ అత్యంత సన్నిహితులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి కూడా హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్ద కుమారుడు కెవికె శ్రీనివాస్ పంచాయతీరాజ్ శాఖ డిఇ గా ముదిగొండలో పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు శ్రీధర్ అమెరికాలో సాఫ్ట్వేర్‌గా స్థిరపడ్డారు. చిన్నకుమారుడు శ్రీరామ్ ఖమ్మంలో దంత వైద్యులుగా పనిచేస్తున్నారు. బసవనారాయణ కుటుంబ సభ్యుల్ని భార్య సరస్వతి కుమారుల్ని ఈ సందర్భంగా పలువురు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర, జిల్లా నాయకులు వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, నాగండ్ల లక్ష్మణ్ తదితరులు పార్థివ దేహంపై తెదేపా జెండాని ఉంచి మౌనం పాటించి వారి అనుబంధాన్ని గురుచేసుకున్నారు.

## డీఎఫ్ఓతో కలిసి మొక్కను నాటిన విశ్వామిత్ర చౌహాన్

మంచుపల్లి (ప్రభాతవార్త): ప్రతిరోజు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న మంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన చిన్నారి మూడ విశ్వామిత్ర చౌహాన్ జస్ట్ గ్రో అండ్ గ్రో ఔటర్స్ గిఫ్ట్ అనే కాన్సెప్ట్‌తో తాను తయారు చేసిన సీడ్ బాల్స్ దాదాపు లీచి జామ మాల్బరి వేప 250 సీడ్ బాల్స్‌ను జిల్లా అటవీ శాఖ అధికారి క్రిష్ణతో కలిసి అడవిలో వేసే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దానితో పాటు 50 మునగ మొక్కలను సెంట్రల్ పార్కులో తన ప్రకృతి మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ.. 5 సంవత్సరాల వయసు ఉన్న విశ్వామిత్ర చౌహాన్ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు కలుషితం లేని సమాజం కొరకు మొక్కలు నాటాలని, అదువుల శాతం పెంచాలని పిలుపునిచ్చారు.



## నేరాలు-దారుణాలు

## టేకులతండాలో అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు**

**ద్విచక్ర వాహనం, ఆటో ట్రాలీ స్వాధీనం**

కామేపల్లి, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త): నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన కామేపల్లి మండలం టేకులతండాలో గురువారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఐదుగురు వ్యక్తులు రేషన్ బియ్యాన్ని పథకం ప్రకారం తరలిస్తుండగా అట్టి బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మోటార్ సైకిల్, ఆటో ట్రాలీని సీజ్ చేసి ఎస్సై బి.సాయికుమార్ సారథ్యంలో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జడల రవి తెలిపారు.

## మణుగూరుకు చేరిన మావోల మృతదేహాలు

మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 5 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం



ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను మణుగూరుకు తరలించారు. కట్టుదిట్టమైన భద్రతనడుమ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోల మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించేందుకు మణుగూరు మండలంలోని వందపడకల ఆస్పత్రి మార్చురీకి తరలించారు. స్థానికంగానే పోస్టుమార్టం నిర్వహించడంతోపాటు మృతుల బంధువులకు మృత దేహాలను అప్పగించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. మృతిచెందిన ఆరుగురు వ్యక్తుల్లో ఐదు పేర్లు, వారి వివరాలను ఇప్పటికే మావోయిస్టు పార్టీ అధికారికంగా ప్రకటించగా.. మరొకరి మృతదేహాన్ని గుర్తించాల్సి ఉంది.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త) :




భద్రాచలం పట్టణంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం బృందం నిర్వహించిన వాహన తనిఖీల్లో యూపీ16ఏఏ0629 అనే నెంబర్ గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా నిషేధిత గంజాయి భారీ మొత్తంగా ఉన్నట్లు గమనించారు. వెంటనే వాహనదారుడిని అదుపులోకి తీసుకుని స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయానికి తీసుకుని వచ్చారు. గంజాయి మొత్తం 50కేజీలు లభ్యమైందని నిర్ధారించారు. రవాణా చేస్తున్న పైకా లాలు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇతను ఒడిశాలోని మల్కాజ్‌గిరిలో గంజాయిని కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా హైద్రాబాద్‌కు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుడి వద్ద నుంచి కారును, ఒక సెల్‌ఫోన్‌ను సీజ్ చేయడం జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వెల్లడించారు.




# కరకట్టను పటిష్ట పరుస్తాం

**-భద్రాచలం - వెంకటాపురం వరకు రోడ్డును విస్తరిస్తాం**

**-భద్రాద్రిని టెంపుల్‌సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా**

**-మాజీ కేంద్రమంత్రి, ఎంపీ బలరాంనాయక్**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం గోదావరి వరద నీరు పట్టణంలోకి రాకుండా అడ్డుకుంటున్న కరకట్టను మరింత పటిష్టపరుస్తామని మాజీ కేంద్రమంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావుతో కలిసి పర్యటించి సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంలో స్థానికంగా ఉన్న పనులను గుర్తించి కరకట్ట ఎత్తు పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. పోలవరం ప్రాజెక్టులతో ముంపుకు గురవుతున్న ప్రాంతాలను కాపాడుకునే దిశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి రూ.4వేల కోట్ల ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సి ఉన్న నిధులను తీసుకుని వచ్చి పోలవరం బ్యాక్ వాటర్‌తో ఇబ్బంది లేకుండా భవిష్యత్తులో ముంపుకు గురికాకుండా పటిష్ట కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంత ప్రజలకు సుభిక్షమైన పాలన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందిస్తుందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా భద్రాచలం నుంచి వెంకటాపురం రకు రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టాల్సిన బాధ్యత మాపై ఉందని, దీనికి రూ.30కోట్లు అవసరం ఉందని, ఈఎంసీ ఛీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకుని వెళ్ళి ఈ పనిని భద్రాచలం టూ వెంకటాపురం వరకు రోడ్లు విస్తరణ చేసి రవాణాకు ఇబ్బంది లేకుండా చేస్తామని అభివృద్ధి కార్యక్రమాలన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళి భద్రాచలం అభివృద్ధికి, భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని టెంపుల్‌సిటీగా తీర్చిదిద్దే పనిలో ముందుంటానని హామీ ఇచ్చారు. విలీన 5 గ్రామ పంచాయతీలు తెలంగాణలో కలిపేందుకు కసరత్తులు చేస్తున్నామన్నారు. భద్రాచలం ప్రజలను రక్షించే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రజలందరూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, కురిచేటి శ్రీనివాస్, బొంబోతుల రాజీవ్, ఎం.డీ.నవాబ్, బోగాల శ్రీనివాసరెడ్డి, చుక్క సుధాకర్, భీమవరపు వెంకట్‌రెడ్డి, బట్టా విజయ్‌గాంధీ, గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి జీవన గమనాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే

**-లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల కో.డైరెక్టర్ సాయిసూర్య**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తల్లిదండ్రులు మనిషికి జన్మనిస్తే ఉపాధ్యాయులు అక్షరాలు దిద్దించి ఉత్తమ జీవితాన్ని అందిస్తారని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల కో.డైరెక్టర్ మాగంటి సాయిసూర్య అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను సన్మానించి సాయిసూర్య మాట్లాడుతూ .. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. మనిషి జీవితంలో తల్లిదండ్రుల తరువాత ఆ స్థానం గురువుదేనని, అటువంటి గురువుని జీవించినంత కాలం గుర్తుపెట్టుకోవాలని సాయిసూర్య పేర్కొన్నారు. లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే ఎంతోమంది విద్యార్థులు నేడు సమాజంలో పాఠశాలల ఉపాధ్యాయులుగా కళాశాల లెక్చరర్‌గా విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఉన్నత స్థానంలో నిలిచారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కనీస వసతులు కూడా లేని రోజుల్లో మా తాత అయిన మాగంటి సూర్యం ఈ ప్రాంతంలో విద్యాసంస్థలను నెలకొల్పి ఎంతోమంది ఉపాధ్యాయులకు చేయూతను అందించారని, తద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్న విద్యను అందించడంలో మాగంటి సూర్యం విజయం సాధించారని స్పష్టం చేశారు. పాఠాలు బోధించే ఉపాద్యాయులను గౌరవించడం, ప్రేమించడం ప్రతి విద్యార్థిలో ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణమని, ఉపాద్యాయుని గౌరవించే విద్యార్థులే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ భవన నిర్మాణాలు నిలుపుదల చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీలో చట్టాలను అతిక్రమించి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలను ప్రభుత్వం నిలుపుదల చేయాలని ఏఎస్పీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు గురువారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సోందె మల్లుదొర మాట్లాడుతూ .. లక్ష్మీనగరం ములకపాడు పంచాయతీ పరిదిల్లో ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి నిర్మిస్తున్న భారీ నిర్మాణాలను తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కారం గోపాల్‌రావు, గోవిందరావు, బాలకృష్ణ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదపు అంచుల్లో జగదీష్ కాలనీ

**-దేవస్థానం నిర్మించిన చెరువు కట్ట తెగే ప్రమాదం**

**-ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి**

**-సీపీయం పట్టణ కమిటీ డిమాండ్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ శివారులో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం శాఖ నిర్మించిన చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని, చెరువు కట్ట మట్టి జారిన ప్రాంతంలో ఇసుక బస్తాలు వేసి కట్ట తెగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సీపీయం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. గురువారం ఉదయం జగదీష్ కాలనీ ప్రజలతో కలిసి గడ్డం స్వామి చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత మూడు సంవత్సరాల క్రితం దేవస్థానం భూమిలో దేవస్థానం అధికారులు చెరువు నిర్మాణం చేపట్టారని, నిర్మించిన చెరువు కట్టను పటిష్టంగా నిర్మించకుండా, రివిట్మెంట్ లేకుండా తాత్కాలికంగా పట్టపోయడం జరిగిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులో పూర్తిగా నీరు చేరి చెరువు కట్టపై నుంచి నీరు పారడంతో చెరువు కట్ట కృంగి, మట్టి జారిపోయి కట్ట తెగే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. కట్టపై నుంచి చెరువు నీరు కాలనీలోకి ప్రవేశించి కాలనీలోని ఇల్లు మొత్తం ముంపుకు గురయ్యాయని అన్నారు. చెరువు కట్ట తెగితే జగదీష్ కాలనీతో పాటు ఎల్బీజీ నగర్, రాజుపేట కాలనీలోని అనేక కుటుంబాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం వార్డు కన్వీనర్ అంబోజురత్నం, పార్టీ శాఖ సభ్యులు సౌభాగ్యం, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గురుపూజోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలంలో గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వివిధ పాఠశాలల్లో గురు పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. లక్ష్మీనగరంలో పునఃప్రారంభం అయిన సీఎస్ఐ పాఠశాలలో ఉపాధ్యాయురాలు సుశీలను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శిరపు రాందాస్ జ్ఞాపకార్ధం వారి కుమారుడు శివకాంత్‌రెడ్డి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, కంబాక్స్‌లు, చాక్లెట్‌లు, బిస్కెట్‌లను పంపిణీ చేశారు. పాఠశాలకు ఒక గోడ గడియారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుడ్ల రామ్మోహన్‌రెడ్డి ,అన్వర్ శివకాంత్‌రెడ్డి, బత్తుల శోభన్, డింగి కన్నా, యలమంచి వంశీ, కొండపల్లి రాధాకృష్ణ, తేరి వీరేందర్, దల్లి హరిబాబు, శ్రీను, వేమన్న, జహంగీర్, ఎం.డీ.భేగ్, పిలకా వెంకటరమణారెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**-వివిధ పాఠశాలలో**

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సంధ్భరంగా టీచర్స్ డే కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ దుమ్ముగూడెం పాఠశాలలో హెచ్.ఎం కే.వీ.రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే పర్ణశాల జడ్పీఎస్ఎస్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం.ఏ.జే.ప్రభాకర్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించారు.

## ప్రమాదంగా ఉన్న చెట్లు తొలగింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం సీతారాంపురం గ్రామంలో ఒక భారీ వృక్షం కుళ్ళిపోయి కూలిపోయే ప్రమాదం ఉన్నందున చెట్టును తొలగించాలని గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో చెట్టును పరిశీలించి ప్రమాదం సంబవించకుండా నివారించేందుకు జేసీబీ సహాయంతో వృక్షాన్ని తొలగించారు. అలాగే గ్రామంలోని నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో తూముల వద్ద పూడికను తీయించి నీరు నిల్వ లేకుండా చేశారు. తహసిల్దార్ తీసుకున్న ఈ చొరవ పట్ల గ్రామస్తులు ఆయన్ని అభినందించారు.

## ఉత్తమ సమాజ నిర్మాణంలో గురువులే కీలకం: కలెక్టర్ జితేశ్ వి పాటిల్

### - ఉపాధ్యాయులు నిత్యవిద్యార్థులుగా ఉండాలి

*కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

ఉత్తమ సమాజం నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలదండను వేసి నివాళ్లు అర్పించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల చేస్తున్న కృషిని కొనియాడారు. భవిష్యత్తు సమాజంలోని విలువలు, మానవీత, ఆదర్శవంతమైన పౌరులు ఉపాధ్యాయులతోనే సాధ్యపడుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటామని వారంతా గురువులతో సమానమేనన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులూ ఉండాలన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయినవారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతు సమాజంలో గురువులకు ప్రత్యేకస్థానం ఉందన్నారు. సమాజసేవలకులుగా అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తు ప్రగతిపథంలో సమాజాన్ని నడిపించాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల నివేదికను విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి సమర్పించారు. 2022, 2023, 2024 విద్యాసంవత్సరాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయిన వందమంది ఉపాధ్యాయులకు సన్మానం, ప్రశంసాపత్రాలను అందించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులును సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, విద్యాశాఖ సమన్వయకర్తలు ఎన్.సతీష్‌కుమార్, నాగరాజశేఖర్, షేక్ సైదులు, అన్నామణి, ఏసీజీఈ మాధవరావు, ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒప్పంద పద్ధతిలో అద్దెవాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

నేషన్ హెల్త్‌మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో నూతనంగా మంజూరైన ఎంఎంయు యూనిట్‌కు సంచార ఆరోగ్య బృందాలను తరలించేందుకు అవసరమైన అద్దె వాహనాలకు ఒప్పంద పద్ధతిలో తీసుకుంటున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా.ఎల్.భాస్కర్ ఓ ప్రకటలో తెలిపారు. ఏడుసీట్లు ఉండి ట్యాక్సీ ప్లేట్‌ను కలిగి ఉన్న వాహన యజమానులు వాహనం, ధృవపత్రాలతో ఈనెల 11న ఉదయం 10.30 నుంచి 2గంటల మధ్య కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వాహనానికి నెలకు రూ.45వేల అద్దెను చెల్లిస్తామన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం రుద్రంపూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి హెచ్‌ఎం బాలాజీ పూలదండను వేశారు. దేశానికి సర్వేపల్లి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. అక్టోబర్ నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయురాలి చంద్రకళను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేశ్, లక్ష్మి, రాధా, కె.వెంకటేశ్వర్లు, రజీయా సుల్తానా, చంద్రకళ, కృష్ణవేణి, కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*ఆళ్ళపల్లి సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:*

మండల పరిదిలోని జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోప్యాధ్యాలు శాంతారావు ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడీఓ శ్రీను పాల్గోన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్



సర్వేపల్లి రాదకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాద్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారని డాక్టర్ సర్వేపల్లి రాదకృష్ణన్ పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని వారు ఉపాధ్యాయ వృత్తినుండి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి అయ్యారని వారన్నారు. విద్యార్దులకు చక్కని విధ్యాబుద్దులునేర్పె ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాడేనని ఉపాధ్యాయవృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రభుత్వపాఠశాలలో విధ్యార్దులకు చక్కని విధ్యాబుద్దులు నేర్పడం మీకు దేవుడిచ్చిన వరం అని అన్నారు. ఉపాధ్యాయుల చేతులోనే ఎంతో మంది ఉన్నతశిఖరాలకు ఎదుగుతారని ఉపాధ్యాడే లేకపోతే ఈ ప్రపంచమే శూన్యమని అన్నారు. ఉపాధ్యాయుల సంఘాల నాయుకులు జోగరాంబాబు అతిరామ్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాడు విధ్యార్దులకు చక్కని విధ్యాబుద్దులు నేర్పుతూ ఉన్నతశిఖరాలకు వెళ్ళేవిదంగా చూడాలని వారికి తల్లి తండ్రైన ఉపాధ్యాయులైన మీరేనని వారన్నారు. టీపిటీఎప్ జోగరాంబాబు, టీఎస్‌యుటిఎప్ జిల్లాకార్యదర్శి అతిరామ్ కస్తూర్బా ప్రదానోప్యాధ్యాలు పద్మావతి సమ్మక్క ,రాంబాబు ,లక్ష్మణ్, ఈశ్వరి, సుజాత, బాబులాల్, లక్ష్మీనారాయణ, వీరన్న, శెన్నేశ్వరావు, నరసింహరావు వీరిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## రుదంపూర్‌లో బస్‌షెల్టర్ ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

బస్సుల కోసం ఎదరుచూసే కార్మికులు ఎండావానల్లో ఇబ్బంది




పడకుండా బస్‌షెల్టర్‌ను నిర్మించినట్లు కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు అన్నారు. గురువారం రుద్రంపూర్ రామాలయం సెంటర్‌లో రూ.3లక్షల వ్యయంతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరి గట్టయ్య, ఐఎన్‌టీయుసీ ఉపాధ్యక్షుడు ఎండీ.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ కార్యదర్శి ఉపేంద్రబాబు, ఎస్‌ఓటుజీఎం జీవీకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు పోషణ, బోదన

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన పోషణ, బోదనను అందిస్తున్నట్లు సీడీపీవో జయలక్ష్మి అన్నారు. గురువారం జానంపేట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషన్ మహా సమన్వయకర్త నాగేశ్వరరావు, సర్కిల్ ఇంఛార్జి భద్రమ్మ, అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు సుహాసిని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## ఇంటివద్దనే సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

లబ్దిదారుల ఇళ్ల వద్దనే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్



పార్టీ నాయకులు తెలిపారు. గురువారం జూలూరుపాడు మండలం బోజ్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని రాజారావుపేటలో వైరా ఎమ్మెల్యే మాలోత రాందాస్ సూచనల మేరకు లబ్దిదారులకు ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు అందజేసినట్లు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ రాథోడ్ లకావత్ లచ్చునాయక్, కిషన్‌నాయక్, గోపు రామకృష్ణ, వీరభద్రం, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో రిమాండ్‌కు నిందితులు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

గంజాయి రవాణా కేసులో అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు




తరలించినట్లు పాల్వంచ గ్రామీణ పోలీస్‌స్టేషన్ సీఐ వినయ్‌కుమార్ తెలిపారు. ఒరిస్సా నుంచి కొత్తగూడెంకు ద్విచక్రవాహనంపై పదికేజీల గంజాయిని తరలిస్తున్న మల్కాంగిరి మతిలి, చౌలమండికి చెందిన జగన్నాథ్ బైపారి, లాలు తంతిలను బుధవారం సోములగూడెం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పూర్తి విచారణ అనంతరం నిందితులను గురువారం రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాల్వంచ మండలం జగన్నాథపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలదండను వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 20మంది ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, పుల్లయ్య, ఎస్‌వీఆర్‌కె ఆచార్యులు, వెంకటాచారి, నాగరాజు, షణ్ముఖాచారి పాల్గొన్నారు.



## మొగరాలగుప్పలో ఘనంగా కొత్తల పండుగ

ములకలపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త: మండల పరిధిలోని మూకమామిడి పంచాయతీలోని మొగరాలగుప్ప గ్రామంలో గురువారం ఆదివాసీలు తమ సాంప్రదాయంగా వస్తున్న కొత్తల



పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామంలో గల గ్రామ దేవతలకు పూజలు చేసి నవ దేవతలకు, ఇల వేల్పులకు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసరి గోపయ్య, పోతురాజు, రాములు, వెంకటేష్, సీతారాములు, వెంకటేష్, రాజమ్మ, భద్రమ్మ, వెంకటమ్మ, కిరణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వైద్యశాలల దోపిడిని అరికట్టాలి

### ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయాలి

ములకలపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త: ప్రైవేట్, కార్పొరేట్ వైద్యశాలల దోపిడీని అరికట్టి ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయాలని ప్రగతిశీల మహిళ సంఘం, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మూకమామిడి గ్రామంలో జరిగిన సమావేశంలో సంఘాల నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వైద్యం కోసం వెళ్తే లేనిపోని టెస్టుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఈ దోపిడీని వ్యతిరేకిస్తూ పోరాటం



చేయాలని అన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా యువత డ్రగ్స్, గంజాయి మహమ్మారికి బానిసలై కుటుంబాలు నాశనం అవుతున్నాయని వీటిని అరికట్టేందుకు అన్ని పోలీస్ స్టేషన్‌లలో వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా అన్ని ఏజెన్సీ గ్రామాలకు బస్ సర్వీస్‌లు నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసం బుచ్చిరాజు, కెచ్చెల కల్పన, కోర్స రామకృష్ణ, కొమరం ముత్తక్క, నూప సరోజిని, కంగాల భూలక్ష్మి, పద్మ, గంగ, రాజులు, వీరాస్వామి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ములకలపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ వైద్యశాలలో గల రోగులకు పాల్వంచకు చెందిన ఏసు కరుణ సువార్త మందిరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గురువారం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొని వారిని పరామర్శిస్తూ వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ప్రభుదాస్, సెక్రటరీ అడవికట సురేష్, కె రవి, పాస్టర్ సురేష్, కిరణ్, సంజీవ్‌కుమార్, విజయ్, కాటయ్య, మధు, శ్రీను పాల్గొన్నారు.



## మరమ్మతులు వద్దు.. నూతన భవనాలకు అంచనాలు సిద్ధం

### -కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం ప్రభాతవార్త: ఆర్టీసీ బస్టాండ్ భవనాలు పూర్తిగా శిధిలావస్థకు చేరిందని, దీన్ని మరమ్మత్తులు చేయడం వల్ల సమస్య పునరావృతం అయ్యే పరిస్థితులు నెలకొంటాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని



సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును గురువారం ఆయన సందర్శించారు. శిధిలావస్థకు చేరిన భవన సముదాయంపై ఆందోళన వ్యక్తం చేశారు. అందుతున్న సేవలు, బస్టాండు ఆవరణలో సౌకర్యాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. యాభై ఏండ్లక్రితం నిర్మించిన నిర్మాణం కావడంతో పూర్తిగా శిధిలావస్థకు చేరిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తాత్కాలిక మరమ్మత్తులతో నిధులు వృధాకావడం మినహా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఎమ్మెల్యే వెంట ఆర్ఎం సరిరాం, డిఎం దేవేందర్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, సీపీఐ నాయకులు మాచర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## యూనియన్ కొమురయ్య సేవలు చిరస్మరణీయం

### -వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం ప్రభాతవార్త: సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమరయ్య పోరాటం, త్యాగం ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 28వ వర్ధంతిని ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం, రుద్రంపూర్ ఏరియాలోని కొమురయ్య విగ్రహాలకు తొలుత యూనియన్, పార్టీ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ్‌కుమార్, నాయకులు దమ్మలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి.వీరస్వామి, కిష్టఫర్, రాము, లింగయ్య, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, అనంతలక్ష్మి, సుధాకర్, జె.గట్టయ్య, ఎస్.నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త: స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు గురువులను సత్కరించి, వారి ఆశీస్సులు పొందారు. మహనీయుల ఔన్నత్యాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, వైవి సురేష్, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, పాతిమాలు పాల్గొన్నారు.






## విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయండి

ములకలపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త: స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా




కమిటి సభ్యులు రామ్ చరణ్ పిలుపునిచ్చారు. గురువారం ములకలపల్లి ప్రభుత్వ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్య పరిష్కారానికై ఎస్‌ఎఫ్ఐ నిరంతరం పోరాడుతు ఉదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. స్కాలర్‌షిప్‌లు అందడం లేదని, చాలీ చాలని మెస్ చార్జీలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేయాలన్నారు. అన్నిచోట్ల రెగ్యులర్ ఎంఇఓలను, డిఇఓలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజిత్, సాయాల్, కె స్వాతి, ఉదయ్, మహేష్, వర్షిణి, రేణుక, రంజిత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ

ములకలపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త: మండల కేంద్రం ములకలపల్లిలో వినాయక చవితి పురస్కరించుకొని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అత్యం రాంబాబు ఆధ్వర్యంలో



గురువారం భక్తులకు వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ పుల్లారావు చేతుల మీదుగా పలువురికి స్వామివారి ప్రతిమలను అందజేయడం జరిగింది. ప్రతీ ఒక్కరూ మట్టి ప్రతిమలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేశ్వర్లు, శనగపాటి అంజనరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు బిక్కుమల్ల ప్రభాకర్, సుధాకర్, పద్దం నర్సింహారావు, అత్యం మణికంఠ, ఒబులశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి కామేశ్వరావు, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, వెంకన్న, శంకర్‌రావు, చవ్వా ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

**- నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం**

**- కట్లేరు , మున్నేరు నదులతో పంటలకు తీవ్ర నష్టం**

**- మధిర, ఎర్రుపాలెం మండలాల్లో మంత్రి తుమ్మల**

*మధిర సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :*

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతులకు భరోసా ఇచ్చారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, మధిర మండలాల్లోని మామునూరు, భీమవరం, ములుగుమాడు, మీనవోలు, చిలుకూరు, ఆత్కూరు గ్రామాల్లోని పంట



పొలాల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఊహించిన విధంగా కురిసిన అకాల వర్షంతో ఇతర జిల్లాల కన్నా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అపార నష్టం సంభవించిందన్నారు. ప్రధానంగా కట్లేరు నది ప్రభావంతో మధిర, ఎర్రుపాలెం మండలాల్లో ఐదురోజులుగా వరద నీటిలోనే పంటలు ఉండటం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రైతులు ఆందోళనలో ఉన్నపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి పంట నష్టం అంచనాలను సిద్ధం చేయాలని మంత్రి అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం కేంద్ర బృందం పర్యటించేఅవకాశం ఉందని పరిస్థితులను బట్టి మధిర నియోజకవర్గంలో కూడా సందర్శించే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కిసాన్‌కేత్ రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, తాహశీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపిడివో వెంకటేశ్వర్లు ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ బాధ్యులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సూరంశెట్టి కిశోర్, చిలుకూరు మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్యవంశీ, మొండితోక సుధాకర్, మాదాల రామారావు, దారా బాలరాజు, చిట్టిబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదోవార్డులో సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ నాయకులు గుంపుల జయరాజు**

*బోనకల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని చిరునోముల గ్రామంలో పదోవార్డులో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ గ్రామ నాయకులు గుంపుల జయరాజు అదనపు ఎంపిడిఓ వి.శాస్త్రిని డిమాండ్ చేశారు. గురువారం పదో వార్డులో ప్రజలను కలిసిన అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సాఆర్ ఫంక్షన్ హాల్‌నుంచి రమేష్ హోటల్ వరకు



విద్యుత్ స్థంభాలు, విద్యుత్ దీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండు విద్యుత్ స్థంభాలు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయన్నారు. వెంటనే కొత్త స్థంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. బోనకల్ వైపు నుంచి చిరునోముల కాలి నడకన మహిళలు ఒంటరిగా రావాలంటేనే భయభ్రాంతులకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రధాన రహదారి పక్కనే వైన్‌షాపు ఉండడంతో ఆకతాయిలు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను గందరగోళంగా నడుపుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారన్నారు. దీంతో పాటు బోనకల్ వైపు నుంచి కోళ్ల వ్యర్థాలు, చెత్తను వేయడంతో ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది సమన్వయంతో ప్రజల అవసరాలు తీర్చి గ్రామాభివృద్ధితో తోడ్పాటు అందించాలని కోరారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*మధిరరూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆత్కూరు



గ్రామంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో జరిగిన వేడుకల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ బి.అంజన్‌బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు మీరాఖాన్, కోట జయరాజులను పూలమాలలు, శాలు వాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క జీవితం ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తికే వన్నెతేవాలని, నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, ఉదయ్ కుమార్, మల్లికార్జున్, సుధా, పణికుమారి, ఉష, నాజియా, పాల్గొన్నారు.

# గ్రామాల్లో హెల్త్ క్యాంపు

*బోనకల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

బోనకల్ మండలంలోని పెద్దబీరవల్లి, నారాయణపురం, మోటమర్రి, చొప్పకట్లపాలెం గ్రామాల్లో గురువారం హెల్త్‌క్యాంపు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఈ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసిన ప్రజలకు



మందులకు ఇచ్చి అవసరమైన వారికి పరీక్షలు మరియు అందరికీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు కూడా ఇంటి చుట్టూరా పరిసరాలు పరిశుభ్రత పాటించవలె వారి ఇండ్లలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా సూచించారు. ఇండ్లలో పాతటైర్లు, పూలకుండీలు, కూలర్లు, ఫ్రిజ్ వెనుక కంటైనర్లు నీటిలో దోమలు ఎక్కువగా పెరుగుతాయని, నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. వారంలో రెండుసార్లు మంగళవారం, శుక్రవారం డ్రైడే, కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. సిబ్బందికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్‌వైజర్ దానయ్య, హెచ్‌వి శ్రీలక్ష్మి, శోభ, డాక్టర్ ప్రశాంత్, ఎంఎల్‌హెచ్‌పి ప్రియాంక, సింధు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ సతీష్‌పై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసిన స్థానిక వాసులు**

*కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని స్థానిక నవభారత్ ఏరియా నందు శేకరం బంజర ప్రాంతంలో ఆర్ఎంపీగా చలామణి అవుతున్న సతీష్‌పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, అధికారులు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎవరిని సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్, డిప్యూటీ డెమో ఎండి.ఫయాజుద్దీన్, స్థానిక పిహెచ్‌సీ డాక్టర్ కృష్ణకుమారి పాల్గొన్నారు.






# ఎమ్మార్పియస్ వ్యవస్థాపక నాయకుడు అక్కులు మృతి

**- నివాళులర్పించిన పలువురు నాయకులు**

*మధిర సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :*

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన మధిర పట్టణ యస్‌సి కాలనీకి చెందిన



గద్దల అక్కులు అలియాస్ వెంకటేశ్వర్లు (65) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతునికి భార్య ఇరువురు కుమార్తెలు, ఇరువురు కుమారులు కలరు. అక్కులు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ సహచరునిగా మధిర నియోజకవర్గంలో ఉద్యమ బలోపేతానికి కృషి చేశారు. మధిర శాసనసభ స్థానానికి 2004లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మార్పియస్ తరపున పోటీ చేశారు. దళిత వర్గాల్లో బలమైన నాయకుడిగా మంచి పేరు ఉన్నటువంటి అక్కులు కొంతకాలం క్రితం బిజెపిలో చేరిన నాటినుండి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. పార్థివ దేహాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోక లతజయకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొండితోక సుధాకర్, ఎమ్మార్పియస్, బిజెపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

# భరత్ విద్యా సంస్థలలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు

*మధిర సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా



సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి జీవితాన్ని గురించి, ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి, నాగరాజు, అజీమ్, పాషా, ప్రసాద్, శశికళ, రాజ్యలక్ష్మీ, రాము పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సీతలక్ష్మి హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు. 6వ వార్డు అంగన్వాడీ స్కూల్‌లో చిన్నపిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



# నేడు ఇద్దరు కేంద్ర మంత్రులు ఖమ్మంకు రాక

**వరద బాధితులను పరామర్శించనున్న బిజేపి నేతలు**

**త్వరలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటన**

**వరద ముప్పు బాధితులకు దుస్తులు, బోజనాలు పంపిణీ**

**విలేకర్ల సమావేశంలో బిజేపి పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోదరావు**



**ఖమ్మం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** వరద ముంపు బాధితులను పరామర్శించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్, రక్షణ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నేడు ఖమ్మంకు రానున్నట్లు బిజేపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్ధి తాండ్ర వినోదరావు తెలిపారు. ఖమ్మంలోని బిజేపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదల దాటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, వారి యోగక్షేమాలు ఎప్పటికప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలుసుకుంటున్నారని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ వారికి కావాల్సిన వసతి ఏర్పాట్లు ఇతర సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక మంత్రులు, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు, బిజేపి పార్టీ నేతలతో చర్చించి సమాచారాన్ని తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. శివరాజ్‌సింగ్ చౌహన్, ఢిల్లీ నుంచి విజయవాడ మీదుగా అక్కడ నుండి ఖమ్మం చేరుకుంటారని ఉదయం 10.30 సమయంలో ఖమ్మంలోని వరద ముంపు ప్రాంతాలను పర్యటించి బాధితుల యోగక్షేమాలు తెలుసుకొని వారిని పరామర్శిస్తారని తెలిపారు. వరద ఎప్పుడైతే తీవ్రంగా వచ్చి ప్రజలకు ఇబ్బందులు కల్పించాయో నాటి నుంచి బిజేపి శ్రేణులు పెద్ద ఎత్తున బాధితులకు అండగా నిలుస్తున్నారని అందులో భాగంగా తన వంతుగా బాధితులు ఇంటికి వెళ్లి వారికి దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు ముంపు బాధితులకు బోజన వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. గత వందేండ్లలో ఎన్నడు రానటువంటి విపత్తు వచ్చిందని ప్రకాష్‌నగర్, బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్, కాల్వొడ్డు, జలగం నగర్, రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, కస్నాతండ, కారేపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటించి బాధితులను ఓదార్చి వారికి కావల్సిన బోజన వసతి దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని కేంద్రం నుంచి రావాల్సిన రూ.1300కోట్ల నిధులు ఇప్పటికే రాష్ట్రం వద్ద ఉన్నాయన్నారు. ఆ నిధులతో వరద ముంపు ప్రాంతాలకు ప్రభుత్వం వినియోగించాలని కోరారు. బిజేపి శ్రేణులు బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నాయుడుపేటలోని రాంలీలా ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని బాధితులకు దుస్తులు పంపిణీ చేశామని అదే విధంగా కస్నాతండలో పర్యటించి అక్కడ కూడా బాధితులకు దుప్పట్లు అందజేశామని పేర్కొన్నారు. కారేపల్లిలో మండలం గంగారం తండాలో పర్యటించి యువ సైంటిస్ట్ నునావత్ అశ్విని, ఆమె తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చుడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు బిజేపి పార్టీ బాధితులకు అండగా నిలుస్తూ వస్తుందని ప్రభుత్వం కూడా బాధితులకు బాసటగా నిలిచి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు వరదలు వచ్చిన వెంటనే రాజకీయాలకు అతీతంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, పొంగులేటికి ఫోన్ చేసి వరద సహాయక చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారని, ప్రధానమంత్రి మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకున్నారని వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, నున్నా రవి, నెల్లూరి కోటేశ్వరరావు, చావా కిరణ్, రవి రాథోడ్, దుద్దుకూరి కార్తిక్ పాల్గొన్నారు.

## జీఎం ఐఆర్‌అండ్‌పీఎంగా అదనపు బాద్యతల స్వీకరణ

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్5 – ప్రభాతవార్త:**



జనరల్ మేనేజర్ ఐఆర్‌అండ్‌పీఎంగా అదనపు బాద్యతలను కవితానాయుడు స్వీకరించారు. జీఎం (పర్సనల్) ఈఈ అండ్ సీఎస్‌ఆర్‌గా ఆమె బాద్యతలను నిర్వహిస్తున్నారు. సంస్థ అదనపు బాద్యతలను కేటాయించిన నేపథ్యంలో గురువారం బాద్యతలను స్వీకరి ంచారు. ఈ సందర్భంగా పర్సనల్ విభాగం, సింగరేణి సూపర్‌బజార్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఆమెను కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల విడివోస్ కాలనీలో గురుపూజోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**




సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును భారతీయులందరూ జరుపుకొను ఉపాధ్యాయ దినోత్సవాన్ని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందోత్సాహంగా జరుపుకున్నారని రెజొనెన్స్ విద్యా సంస్థల అధిపతి ఆర్.వి.నాగేంద్రకుమార్, నీలిమా, కొండా శ్రీధర్‌రావులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయాన్నే పాఠశాల ప్రాంగణంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరిస్తూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారని ఒక వ్యక్తి తన జీవితంలో తన ఆశయ సాధనకు ఉపాధ్యాయులు తరగతి గదిలో నేర్పిన విలువలతో కూడిన విద్యా ప్రమాణాలే ప్రధానమని డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ ఉపన్యసించారు. నీలిమ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు వేయటంలో ప్రముఖ భూమిక నిర్వహించాలన్నారు. డైరెక్టర్ కొండా శ్రీధర్ మాట్లాడుతూ గొప్పతత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, గొప్ప పరిపాలనాధ్యక్షుడైన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ సమ సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ విలువలతో కూడిన విద్యను బోధించి విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దాలని కోరుతూ ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అధ్యాపక అధ్యాపకేతర బృందానికి ప్రిన్సిపల్ టి.గోపాలకృష్ణ, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గణపతి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**-ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**

**-ఉత్సవ కమిటీ నిర్వహకులు అన్ని శాఖల అనుమతులు పొందాలి**

**-ఆర్డీవో దామోదర్‌రావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :** గోదావరి వరదలు పెరుగుతున్నందున భక్తులు అతి ఉత్సవానికి వెళ్ళి ప్రమాదాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై తీసుకోవాల్సిన కార్యాచరణపై సంబంధిత అదికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్, ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులతో సంప్రదించి వారికి సహకరించిన భక్తులకు గాని, వినాయక మండలి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు కానీ ఇబ్బందులకు కలుగకుండా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలోని మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలపై విద్యుత్ అధికారులు మండపాల్లో 24 గంటలు ఆడిట్ నిర్వహించాలని, విద్యుత్ తీగల తగలకుండా ఎత్తు తక్కువగా ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి కొలువై ఉన్నందున మన జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి నిమజ్జనానికి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన మేరకు గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధమైనందున నిమజ్జన ప్రదేశాలకు వెళ్ళే వాహనాలకు రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి నుంచి ధృవీకరణ తప్పకుండా తీసుకోవాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని, ఈ విషయాన్ని అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అర్థం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాలు జోలికి వెళ్ళవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో గత ఈతగాళ్ళను సిద్ధంగా ఉండే విదంగా చూడాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించవద్దని, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలని, రసాయనాలు, లాసరా వాటితో చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బీ ఈఈ హరిలాల్, దేవస్థానం ఈఈ రవీందర్, ఐటీసీ తరుపున చెంగల్‌రావు, తహసిల్దార్‌లు, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు తమ్మినేని సంఘమిత్ర సహాయం

**సమగ్ర సర్వే చేసి ప్రభుత్వమే వరద బాధితులందరినీ ఆదుకోవాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ఇటీవల ఖమ్మం నగరంలో కురిసిన భారీ వర్షాల వలన ప్రజలు సర్వసం కోల్పోయి నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం స్పందించి వెంటనే సమగ్ర సర్వే జరిపి వరద బాధితులందరినీ ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవనం నందు 20 మంది వరద బాధిత కుటుంబాలకు 15రోజులకు సరిపోయే నిత్యావసర సరుకులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కుమారుడు సంఘమిత్ర అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘమిత్ర వరద బాధితులకు సహాయం చేయటం అభినందనీయమని అన్నారు. వరదల వలన సర్వసం కోల్పోయిన బాధితులకు నిత్యావసర సరుకులను అందించటం మంచి పరిణామమని అన్నారు. వరదల వలన నిరాశ్రయులైన ప్రజలు అంటు వ్యాదులు ప్రబలకుండా ప్రభుత్వం శానిటేషన్ పనులు యుద్ద ప్రాతిపదికన చేయాలని కోరారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణం వైద్య శిభిరాలు ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నెల్లూరి వీరబాబు, ప్రవీణ్, వై.శ్రీనివాసరావు, వాసిరెడ్డి వీరభద్రం పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**




## అధ్యాపకుల దినోత్సవం సందర్భంగా వరద బాధితులకు యస్‌బిఐటి విద్యార్ధుల అన్నదానం

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది3. గౌరవప్రదమైనది అని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక కళాశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ప్రసంగిస్తూ అధ్యాపక వృత్తి ఉద్యోగం కాదని ఇది ఒక బాద్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యాపకులైన గందం శ్రీనివాసరావు, గ్లోరీ విక్టోరియాలను వారు సన్మానించారు. అధ్యాపకుల దినోత్సవంను పురస్కరించుకొని యస్‌బిఐటి ఆర్‌జేసి కళాశాలలు సంయుక్తంగా గురువారం వరద బాధితులకు జూబ్లీక్లబ్ ప్రాంతంలోని సారధినగర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ వరద బాధితుల సహాయ కార్యక్రమములకు విద్యార్ధులు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో గర్వనీయమని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని సుమారు 300 మందికి బోజనం సమకూర్చినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రానున్న 3రోజుల్లో కూడా పలు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ రాజ్‌కుమార్, లింగయ్య, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, జి.ప్రవీణ్‌కుమార్, డా.యన్.శ్రీనివాసరావు, టిపిఒ కోఆర్డినేటర్ జి.ప్రభాకర్, పాషా, విద్యార్ధులు, అద్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు

**ఖమ్మం, విద్యావిభాగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించారు. ఈ వేడుకల్లో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి విరేంద్రచౌదరి, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడి స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యర్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్‌వో మురళీకృష్ణన్, చీకటి అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి,చార్లెస్, సందీప్, పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకుంటున్న న్యాయవాద సంఘాలు

**ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** విపరీతంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఖమ్మం పట్టణంలో ఉన్న కొంతమంది న్యాయవాదులు సర్వసం కోల్పోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. వారి ఇళ్లలో ఉన్న సామాగ్రి పూర్తిగా పాడైపోయినాయి. వీరందరికి మీమున్నాం అని భరోసా కల్పిస్తూ ఖమ్మం కోర్టులో ఉన్న అన్ని న్యాయవాద సంఘాలు ముందుకు వచ్చి బాధితులకి సహాయ సహకారాలను అందిస్తున్నాయి. ఈ న్యాయవాద సంఘాలలో ఇండియన్ ఆసోసియేషన్ ఆఫ్ లాయర్స్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు, ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ వారి ఆధ్వర్యంలో వరదలలో నష్టపోయిన న్యాయవాదులకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.

# ప్రతి విద్యార్థికి మార్గదర్శకుడు గురువే




**రెజొనెన్స్‌శ్రీనగర్ విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీధర్**

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకులు ఎవరైనా ఉన్నారంటే అది గురువేనని అటువంటి గురువులను మరవరాదని గురువు పట్ల భక్తి శ్రద్దలతో మెలగాలని వారిని గౌరవించాలని రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ కొండ శ్రీధర్‌రావు పేర్కొన్నారు. బుధవారం గురుపూజోత్సవం సందర్భంగా ప్రముఖ తత్వవేత్త భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘనంగా టీచర్స్ డేని కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండా శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఉపద్యాయుడు తమ బాధ్యతను నిస్వార్ధంగా నిర్వహించాలని అప్పుడే విద్యార్ధులు కూడా వారిని అనుసరించి గురువే దైవంగా విద్యార్ధులు భావిస్తారని తెలిపారు. విద్యార్ధులు భావి భారత పౌరులుగా ఎదగాలని దేశ అభివృద్దిలో భాగస్వాములు కావాలని తల్లిదండ్రుల పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు శ్రేయాస్ మీడియా గ్రూప్ అన్నదానం

**- శ్రేయాస్ మీడియా ప్రతినిధులు నల్లి శ్యాంప్రసాదుశారద**

**క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని తుఫాను ప్రభావం వల్ల నష్టపోయి విపత్కర పరిస్థితుల్లో జనజీవనం స్తంభించి నిరాశ్రయులైన కుటుంబాలను గురువారం వరద బాధితులకు శ్రేయాస్ మీడియా గ్రూప్ అన్నదానం నిర్వహించారు. ప్రముఖమూవీ ప్రమోషన్ ఏజెన్సీ శ్రేయాస్ మీడియా, శ్రేయాస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా ధంసలాపురం కొత్త కాలనీలో నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అక్కడవున్న పరిస్థితులను తెలుసుకొని వరద విపత్తు వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రేయాస్ మీడియా ప్రతినిధులు నల్లి శ్యాంప్రసాద్, శారద మాట్లాడుతూ గత కొంతకాలంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు పేదలను ఆదుకున్నామని పేర్కొన్నారు. కల్లూరు మండలం ఎర్రబోయిన పల్లి గ్రామానికి చెందిన గంద్ర శ్రీనివాస్ ప్రముఖ నిర్మాతగా శ్రేయాస్



మీడియా అధినేతగా శ్రేయాస్ ఇంపాక్ట్ ఫౌండేషన్‌ను స్థాపించి ఎంతోమంది నిరాశ్రయులకు చేయూత అందిచామన్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మోరంచపల్లిలో వరద బీభత్సవానికి గురైన అక్కడి ప్రజలను ఆదుకోవడంతోపాటు నిత్యావసర సరుకులు అందించామన్నారు. ఇటీవల కేరళ రాష్ట్రం వయనాడ్ వరద విపత్తులో శ్రేయాస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా వరద బాధితుల్ని అక్కున చేర్చుకున్నామని త్వరలో మరికొన్ని స్వచ్ఛంద సంస్థల్ని ఏర్పాటుచేయాడానికి కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లి సాత్విక్, నల్లి స్నేహిత్, నల్లి శాంతకుమారి, బండారు రామకృష్ణ, వాజిద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లప్పడూ అందుబాటులో ఉంటా

**నేను సంపాదించే ప్రతి రూపాయి సగం మీకోసం ఖర్చు చేస్తా : మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మున్నేరు వరద ముంపులకు గురైన నాయుడుపేట జలగంనగర్, ఇందిరమ్మకాలనీ, దానవాయిగూడెం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాది పాలేరు మీరు నా వాళ్లు నాకు పదవి ఉన్నా మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. మొదటి నుండి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సాయం చేసే తత్వంనాది అన్నారు. నేను సరాదించే ప్రతి రూపాయలో మీకు ఖర్చు చేస్తానన్నారు. వరద ఉదృతికి గురి అయిన ప్రతి కుటుంబానికి వారానికి సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరులో ఘనంగా గురుపూజోత్సవం

**- అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు ఘనసన్మానం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*



మణుగూరు మండలంలో గురువారం ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులను సన్మానించారు. మణుగూరు లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్‌ల ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను, అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్, వాసవీక్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*



జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. గతంలో ధరఖాస్తు చేసుకొని సీటు రానివారు ఆన్‌లైన్‌లో ఆప్షన్ పెట్టుకోవాలన్నారు. ఇప్పటివరకు ధరఖాస్తు చేసుకోని వారు కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత ఆసక్తి కల్గిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 11 నుంచి చేరదలిచిన ఐటీఐకి వెళ్లి సీటు పొందాలన్నారు. ఈ చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధరఖాస్తులను సంబంధిత వెబ్‌సైట్‌లో సమర్పించవచ్చునని, పూర్తివివరాలకు 9440206990కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

# జాలరులకు ఆర్థిక సహాయం అందజేయాలి

**- మణుగూరు తహశల్దార్ రాఘవరెడ్డికి వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*

ఇటీవల కురుస్తున్న భారీవర్షాల కారణంగా మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో 11మంది జాలరులు వలలు, వేట సామాగ్రిని కోల్పోయారని, వారికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ గురువారం మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాడిశ సతీష్, కోదండం, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉనికి కోసమే దొంగ ధర్నాలు

**- మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*



ఇటీవల కురిసిన భారీవర్షాలకు మణుగూరు మండలంలో వరద సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లా యంత్రాంగంతో పాటు స్థానిక యంత్రాగాన్ని అప్రమత్తం చేసి బాధిత కుటుంబాలకు భరోసా ఇస్తున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుపై అనాలోచిత ఆరోపణలుచేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికే ఉనికిని కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు కేవలం తమ ఉనికిని కాపాడుకోవడం కోసం మాత్రమే దొంగధర్నాలు నిర్వహిస్తున్నారని పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్ ఆరోపించారు. స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు పొద్దున్న లేచింది మొదలు ఇసుక దందాలు, భూదందాలు చేసి ప్రజాశ్రేయస్సును పక్కనపెడితే ప్రజానాయకుడుగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషిచేస్తున్నారని అటువంటి ప్రజానాయకున్ని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే కాంతారావుకు లేదని పేర్కొన్నారు. ఫోటోలకు ఫోజులిస్తూ ప్రజలకు ఏమాత్రం సహాయం చేయకుండా వరదప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లుగా ప్రచారం నిర్వహించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తన పద్దతి మానుకోవాలన్నారు. దొంగధర్నాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధానాలు మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికే ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 24గంటల్లో వరద మూలంగా మృతిచెందిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5లక్షల సహాయాన్ని తక్షణమే అందజేయడంలో కృషిచేసిన విషయాన్ని గుర్తెరగాలన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కొర్సా ఆనంద్, కనకయ్య, పాల్వంచ రాములు, రహీంపాష, పల్లపు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందజేయాలి

**- మణుగూరు ఏరియా డీవైసీఎంవోకు సామాజిక కార్యకర్త బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందజేయాలని, సింగరేణి కార్మికుడు సూరపాక శ్రీనివాసరావు మృతిపై విచారణ జరిపించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం ఏరియా సింగరేణి ఆస్పత్రి డీవైసీఎంవో మేరీకుమారికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా సింగరేణి ప్రధాన ఆస్పత్రి అదనపు ముఖ్యవైద్యాధికారిని ఎం.ఉషాకు కూడా వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

# సింగరేణి హైస్కూలులో గురుపూజోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ విచ్చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాలోత్ భద్రుకు ప్రశంసా పత్రం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*



మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన మాలోత్ భద్రుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. గురుపూజోత్సవం, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మాలోత్ భద్రు ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి జీఎం(క్వాలిటీ) సుశాంతసాహూకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గురువారం కొత్తగూడెం రీజియన్ జీఎం(క్వాలిటీ) సుశాంతసాహూ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేసీహెచ్‌పీని సందర్శించి థర్డ్‌పార్డ్ శాంప్లింగ్, సీఎస్‌పీలో పోర్టా క్యాబిన్స్‌లను పరిశీలించారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో జీఎం(క్వాలిటీ) సుశాంతసాహూను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(క్వాలిటీ) వెంగలరావు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజు, ఐటీ ప్రోగ్రామర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*అశ్వాపురం, సెప్టెంబర్05, ప్రభాతవార్త.*



బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు బుధవారం వరద ముంపు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించిన తుమ్మలచెరువుకు చెందిన తాటి ప్రసాద్ కుటుంబసభ్యులను పరామర్శించి మృతుని దశదిన కర్మలకు ఆర్థికసాయం అందజేశారు. వరదప్రవాహంలో కొట్టుకుపోయిన వెంకటాపురంకు చెందిన కల్లూరి నీలమయ్య, తాటి ఆదెమ్మ కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించి ఆర్థికసాయం అందజేశారు. గొందిగూడెం పంచాయతీలోని ఇసుకవాగు వరదలో కొట్టుకుపోయిన ఆటోల యజమానులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. ఇసుకవాగు బ్రిడ్జిని సందర్శించి అర్ధాంతరంగా ఆగిన పనులను పరిశీలించారు. భారీవర్షాలు కురిసినప్పుడు మారుమూల ఆదివాసీ ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదనే తాను ఇసుకవాగు, లోతువాగులకు వంతెనలు మంజూరు చేయించానని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగినట్లు తెలిపారు. ప్రభ్వుత్వం తక్షణం స్పందించి నిధులు మంజూరుచేసి వంతెనల నిర్మాణాలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి, మేడవరపు సుధీర్, భూక్యా చందూలాల్, మాజీ సర్పంచులు బండ్ల సంధ్యారాణి, మడకం సాధు, కలేటి నర్సింహారావు, మాజీ ఎంపీటీసీలు తాటి పూజిత, బొర్రా శ్రీను, గొర్రెముచ్చు వెంకటరమణ, నాయకులు మిట్టకంటి సురేందర్‌రెడ్డి, తాటి ఈశ్వర్, తాటి వెంకటేశ్వర్లు, సోయం శ్రీను, కాటబోయిన గంగయ్య, కుర్సం నర్సింహారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
దేశానికి భావిభారత పౌరులుగా విద్యార్ధులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని మార్గదర్శిని, ప్రియదర్శిని పాఠశాలల కరస్పాండెంట్‌లు యాదగిరి రాంబాబు, మహేందర్ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని పాఠశాలలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్ధులను పాఠశాలల స్థాయిలోనే విద్యతోపాటు సమాజంలోని వివిధ అంశాలపై తర్ఫీదును ఇస్తూ వారిని దేశాభివృద్ధికి పాటుపడే పౌరులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. భారత దేశంలో అత్యదిక శాతం యువతనే ఉందని దేశాభివృద్ధిలో యువత బాధ్యత కీలకమన్నారు. అటువంటి యువతకు దిశానిర్దేశం చేసే అర్హత కేవలం ఉపాద్యాయులదే అన్నారు. విద్యార్ధులను ప్రేమిస్తూ వారికి మంచి విద్యాబుద్దులను నేర్పించాలని అన్నారు. సమాజంపై అవగాహన కల్పిస్తూ విద్యార్ధులను సన్మార్గంలో నడిపేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థి స్థాయి నుంచే చెడువ్యసనాలకు, అసంఘటిత కార్యకలాపాలకు, గంజాయి, మద్యంకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడే అక్షరాలకు బదులు సెల్‌ఫోన్‌లను వినియోగిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను సన్మార్గంలో నడిపేందుకు అనేక కార్యక్రమాలను అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఐనప్పటికీ ఎంతో మంది విద్యార్ధులు, యువత తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో కేవలం ఉపాద్యాయులే విద్యార్ధులను బాగుచేయాలని గురుతర బాధ్యతగా భావించి పాఠశాల స్థాయిలోనే వారికి మంచి చెడులపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వర్షాలకు దెబ్బతిన్న పంటలన పరిశీలించిన ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త:**
ఇల్లెందు మండలంలో వర్షాలతో దెబ్బతిన్న పంటపొలాలను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. గురువారం మండలంలోని చల్లసముద్రం, రేపల్లెవాడ, వేములవాడ గ్రామల్లో ఆయన వార్షాలకు దెబ్బుదిన్న వరి, పత్తి, మొక్కజొన్న పంటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరదలో పంటల భారీగా నష్టపోయాని అన్నారు. నష్టపోయిన పంటలకు రైతులు అధైర్యపడొద్దని ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులకు భరోసానిచ్చారు. ప్రభుత్వం పేదల, రైతుల పక్షాన ఉంటుందని అందరికీ న్యాయం చేస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రుణమాఫీని చేసిన విషయం గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. అకాల భారీ వర్షాలతో చేతికొందిన పంటలు నాశనమయ్యాయని నష్టపోయిన ప్రతి రైతు పంటలను అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని త్వరలోనే అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, తాటి భిక్షం, బోళ్ళ సూర్యం, చల్ల శ్రీనివాస్, ఆముదాల ప్రసాద్, శారద, కోడి శ్రీరాములు, పోటు రవి తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు నిత్యావసర వస్తువుల అందజేత

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల నిర్వాతిసులై సత్యనారాయణపురం, నెం.2బస్తీ, స్టేషన్ బస్తీకి చెందిన పలు కుటుంబాలకు న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను అందజేశారు. బుధవారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి న్యాయసేవాధికార సంస్థ ఇల్లెందు మండలం ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ కీర్తి చంద్రిక రెడ్డి సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని అన్నారు. ప్రజలు వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్, ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తీక్, కోశాధికారి సిహెచ్ నవీన్‌కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## పోరాట యోదుడు మనుబోతుల కొమరయ్య

**ఇల్లెందు టౌన్, ప్రభాతావర్త:**
సింగరేణి కార్మికుల పక్షన నిలబడి అనేక ఉద్యమాలు చేసి వారికి హక్కులను సాధించిపెట్టిన మహనీయుడు మనుబోతుల కొమరయ్య అని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండీ.నజీర్ అహ్మద్ అన్నారు. గురువారం కొమరయ్య 28వ వర్థంతిని పురస్కరించుకుని ఉదయం ఘనుల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేని నివాళులను అర్పించారు. అనంతరం సాయంత్రం స్థానిక పాతబస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేని అనంతరం వర్థంతి సభను నిర్వహించారు. కార్మికులకు లాభాల వాటాను సాధించిపెట్టిన కార్మికుల పక్షపాతి అన్నారు. సింగరేణిలో కార్మికుల అనేక విజయాల వెనుక ఆయన ఉన్నాడని అన్నారు. ఏఐటీయూసీ వ్యవస్థాపకుల్లో ఒకడిగా సంఘం పురుభివృద్ధికి కార్మికులను చైతన్య పరిచే అనేక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. ఆయన ఆశయాల సాదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందర్, దేవరకొండ శంకర్, గుగులోత్ కృష్ణ, బందం నాగయ్య, జయరాజ్, సంజీవచారి, యుగంధర్, నూనె శ్రీనివాస్, భూషనమ్, హుస్సేన్, బాలాజీ, షబ్బీర్, తిరుపతి, రవి, బొప్పిశెట్టి సత్యనారాయణ, సత్యరాజ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.






## పరీక్ష ఫీజు చివరి తేదీ ఈ నెల 20

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ మొదటి, రెండవ సంవత్సరం సెమిస్టర్ పరీక్ష ఫీజును ఈ నెల 20వ తేదీ వరకు చెల్లించేందుకు ఆఖరు తేదీ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య, కోర్డినేటర్ బి.నాగేశ్వర్‌రావు అన్నారు. అదనపు రుసుముతో



ఈ నెల 30 వరకు రూ.500 అపరాద రుసుముతో చెల్లించవచ్చుని తెలిపారు. వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో 8-10-2024వరకు చెల్లించవచ్చుని పేర్కొన్నారు. పరీక్షలు 28.10.2024 నుంచి 4.11.2024వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో గురు పూజోత్సవం సందర్భంగా సర్వపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యాబుద్దులను విద్యార్ధులకు అద్యాపకులు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణా తరగతులపై సమీక్షా సమావేశం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించబోయే వృత్తి శిక్షణ తరగతులపై సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనందర్ సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక వైసీవోఏ క్లబ్‌లో సేవా సమితి సభ్యులు, ట్రైనర్స్‌తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ప్రస్తుతం వృత్తి శిక్షణ తరగతుల్లో వేటికి ఆదరణ, అవకాశాలు ఎక్కువగా ఉన్నాయో గుర్తించాలని అన్నారు. అదే విధంగా శిక్షణకు వచ్చే వారికి అవగాహన కల్పించేందుకు సింగరేణి ప్రభావిత ప్రాంత వాసులకు సమాచారం అందించి గుర్తించాలని తెలిపారు. త్వరతిగతిన కార్యక్రమాలను చేపట్టి శిక్షణ



కేంద్రాలను ప్రారంభించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సెక్రటరీ విజయ సుందర్, సులక్షణ సేవా సభ్యులు, ట్రైనర్స్ పాల్గొన్నారు.

## గుండాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**గుండాల, ప్రభాతవార్త:**
గుండాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గ్రీన్‌ఫీల్డ్స్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయుల బోధనలు కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య, ఏపిఆర్ ప్రిన్సిపల్ పురుషోత్తం, జడ్పీహెచ్‌ఎస్ ప్రిన్సిపల్ పార్వతమ్మ, కేబీజీవి ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ శ్రావణ సంధ్య, హెచ్‌ఎం రమేశ్, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ సత్యం, వివెకవర్థిని అధ్యాపకుడు సుందర్, వాసవి క్లబ్ సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, తమిడిశెట్టి నాగరాజు, అయిత శ్రీశైలం, నాగమల్లయ్య, పూజిత్, తాటికొండ వీరన్న, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మండలంలో గురువారం



ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ చైర్మన్ కొఠారు చలపతిరావు ఆర్థిక సహాయంతో పలువురు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసి యుఎస్ ప్రకాషరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ఔన్నత్యం గురించి వివరించారు. సర్వేపల్లి రాధాకృష్ణ నిబద్ధత, నియంత్రణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దూబగుంట్ల దుర్గారావు, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు:**

టీచర్స్‌డే పురస్కరించుకొని మండలలోని పలు పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అవతారమెత్తి తమ తరగతి గదిలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి నూతన అనుభూతిని పొందారు.

## లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

మండలంలోని లబ్దిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి,



షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా గురువారం పంపిణీ చేశారు. మండలంలోని మద్దికొండ, నారంవారిగూడెం కాలనీల్లో లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళిన జారె చెక్కులను అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మరికొంతమందికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

మండల పర్యటనలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే జారె గురువారం పులువురిని పరామర్శించారు. పేరాయిగూడెం పంచాయతీకి చెందిన తగరం వెంకటేశ్వరరావుకు ఇటీవల పామాయిల్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో ఒక చేయి పూర్తిగా కట్ అయిపోయింది. కాగా వెంకటేశ్వరరావును పరామర్శించి ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కోలుకున్న వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీలో తగిన ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల అనారోగ్య సమస్యతో వైద్యశాలలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయుడు కోట శ్రీనివాసరావును జారె పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, మిండా హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను సత్కరించిన మాజీ ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

గురుపూజోత్సవం పురస్కరించుకొని మండలంలోని పలు ప్రైవేట పాఠశాలల్లో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులను మాజీ ఎంపిపి జల్లిపల్లి





శ్రీరామమూర్తి గురువారం సత్కరించారు. ఆయా పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం జల్లిపల్లి మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ ఎదుటి వ్యక్తిని ఎలా గౌరవించాలి అనేది పిల్లలకు నేర్పే మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడే అని, గురువు అంటే దేవుడితో సమానమని అటువంటి గురువులను పూజించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యుఎస ప్రకాషరావు, తాడేపల్లి రవి, సత్యవరపు సంపూర్ణ, సూర య, గౌతమి, జవహార్, లిటిల్ బర్డ్స్ పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న మండల ఉపాధ్యాయులు

*దమ్మపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలానికి చెందిన 8 మంది ఉపాధ్యాయులకు జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవడం జరిగిందని విద్యాశాఖ



అధికారిని కీసరి లక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో దమ్మపేట ఎంఇఓ కె లక్ష్మి, నాచారం హైస్కూల్ పిజిహెచ్ఎం పి జగపతయ్య, పార్కెలగండి ఆశ్రమ పిజిహెచ్ఎం బి ధర్మ, దమ్మపేట హైస్కూల్ హెచ్ఎం ఎస్‌కె మస్తాన్ అలీ, నాగుపల్లి హైస్కూల్ హెచ్ఎం ఎల్ శ్రీనివాసరావు, మందలపల్లి హైస్కూల్ పిడి కె రామనాధం, గండుగులపల్లి హైస్కూల్ ఎస్ఎ వి వెంకటేశ్వర్లు, నల్లివారిగూడెం ఎంపిపిఎస్ టీచర్ టి నాగాచారిలు జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగిందని అన్నారు. తనతో పాటు అవార్డులు అందుకున్న మండలంలోని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఎంఇఓ శుభాకాంక్షలు తెలిపారు.






## రిటైర్డ్ ఉపాధ్యాయులకు సత్కారం

*దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్ 05 ప్రభాతవార్త :*

గురుపూజోత్సవం సందర్భంగా పట్టణంలో ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయులను అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ సభ్యులు అత్యం వెంకటేశ్వరరావు, దారా మల్లిఖార్జునరావు లు గురువారం శాలువాతో



సత్కరించారు. కొంతకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పలువురు విద్యార్దులకు విద్యాభోధన చేసి విశ్రాంతి తీసుకుంటున్న ఉపాధ్యాయులు అద్దంకి లక్ష్మీనారాయణ, సదాశివరావు లను మర్యాదపూర్వకంగా సత్కరించారు. మేము సైతం పౌండేషన్ ఆధ్వర్యంలో సిపిఎస్ ప్రధానోపా ధ్యాయురాలు పార్వతిని శాలువాతో సత్కరించారు. అదేవిధంగా స్దానిక ప్రైవేట్ పాఠశాల గీతాంజలి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారిని శాలువాతో సత్కరించి అభినందించారు. 1990-91 విద్యాసంవత్సర పదవతరగతి విద్యార్దులు స్ధానికంగా ఉంటున్న తెలుగు మాష్టారు ( ప్రభశర) ప్రతిభావంతుల శఠగోప రామాంజనేయాచార్య ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, దేశానికి భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో వారి పాత్ర ముఖ్యమైనదని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్ధానమే ఈ ప్రపంచంలో గౌరవప్రదమైనదన్నారు.

## విద్యార్దులకు పిఎన్‌జి ఆధ్వర్యంలో సిర్టిఫికెట్ల పంపిణీ

*దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్ 05 ప్రభాతవార్త :*

మండల పరిదిలోఉన్న చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో గత



కొన్నేళ్ళుగా విద్యార్దులకు కంప్యూటర్ విద్యా కోర్సును అందిస్తున్న పిఎన్‌జి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన విద్యార్దులకు గిరిజన విద్యార్దులకు సర్టిఫికెట్లను అందించారు. గురువారం గురుపూజోత్సవం సందర్బంగా విద్యార్దులు పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత,జోగారావు,నాగేశ్వరరావు కంప్యూటర్ టీచర్ గంగాదర భావన, బాలు,రాంబాబు తదితరులు విద్యార్దులకు సర్టిఫికెట్లు అందించారు. చీ

## ముప్వా జన్మదినోత్సవం సందర్బంగా అన్నదానం

*దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్ 05 ప్రభాతవార్త :*

రాష్ట్ర నీటియాజమాన్య విభాగం చైర్మన్ ముప్వా విజయ్‌బాబు జన్మదినోత్సవం సందర్బంగా స్ధానిక అయ్యప్పస్వామి ఆలయప్రాంగణంలో పలువురికి అన్నదానం కార్యక్రమం చేపట్టనున్నట్లు ముప్వా అభిమానులు సాయిల నర్సింహారావు గురువారం తెలిపారు. మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ముప్వా కు ఆశీర్వాధాలు అందించాలని కోరారు.

## క్రాంతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సర్వేపల్లి జయంతి

వైరా, సెప్టెంబర్05,(ప్రభాతవార్త):

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, సర్వేపల్లి



రాధాకృష్ణన్ చిత్రపటానికి పలుమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపక వృత్తితో ప్రారంభించి దేశంలో అత్యున్నత పదవులు అయినా ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా దేశానికి అనేక సేవలందించారని ఆయన సేవలు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం జరిగిందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి జీవిత విశేషాలు అనుసరిసూనత సమాజ నిర్మాణం కోసం నిరంతరం విద్యార్థులు శ్రమించాలని పేర్కొనానరు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, అధ్యాపకఉలు వేణు, మజీద్, నరేంద్ర, చైతన్య, నాగలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యాసంస్థల కరస్పాండెంట్ని ఘనంగా సన్మానించడం జరిగింది.

## వరద బాధితులకు అండగా నిలిచిన వైరా గాంధినగర్ వాసులు

వైరా, సెప్టెంబర్05,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్లో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సౌజన్యంతో 20మంది సభ్యులు,



ఖమ్మం వరద బాధితుల సహాయార్థం క్రింద 100 కేజీలు బియ్యం, 22 కేజీల కందిపప్పు, 100 నూనెప్యాకెట్లు, పెద్ద ఎత్తున బట్టలను పంపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్ధం మా వంతు చేయూతని అందించాలని ఉద్దేశనయంతో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సహకారంతో వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్కు చెందిన నందిగామ సుజాత, నాళ్ళ నాగమల్లేశ్వరి, నాగుబండి పద్మ, నాళ్ళ నాగేశ్వరరావు, అనుమోలు చంద్రం, రాయల ప్రసాదరావు, విష్ణువర్ధన్రావు, జుజ్జూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

వైరా, సెప్టెంబర్05,(ప్రభాతవార్త):

వైరా ఎమ్మెల్యే కానయంపు కార్యాలయం నందు శాసనసభ్యులు మాలోతు రాందాస్నాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈస ందర్భంగా రాందాస్నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్ఫండ్ ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ వారి అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వం



నడుచుకుంటుందని ఇది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా కారేపల్లి, సింగరేణి మండలంలో చీమలపాడు గ్రామంలో గత ప్రభుత్వం ఆనాటి ఎమ్మెల్యే ఎంపి పర్యటనలో బాణసంచా కాల్చి అది ప్రమాదానికి దారితీస్తే అనేక మంది మరణించడం జరిగిందని, ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించలేదు. కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ప్రభుత్వంలో వరద ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించిన వారిని పరామర్శించడానికి స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించి నివాళులు అర్పించడం జరిగిందని, మరణించిన వారికి ఎక్స్గ్రేషియో క్రింద రూ.5లక్షలు చొప్పున ఎక్కును అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పాలేటి నర్సింహరావు, రాంపూడి రోశయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, కొప్పు రావూరి శబరినాథ్, దార్న రాజశేఖర్, పల్లపు కొండలు, చప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీను, కర్నాటి హనుమంతరావు, కన్నెగంటి హుస్సేన్, కోసూరి శ్రీను, వెంపటి రంగారావు, కొష్టాల మాజీ సర్పంచ్ జయరాజు, వాంకుడోతు బీక్యా, తేజావత్ బాలమ్మ, వైరా తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలతో ప్రజల మన్ననలు పొందాలి

### కారేపల్లిలో అమ్మ ఆసుపత్రి ప్రారంభం

కారేపల్లి, సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త) :

మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని డాక్టర్ సామినేని రాఘవులు అన్నారు, మండల కేంద్రంలో ని బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ హాస్పిటల్ ను ఆసుపత్రి యాజమాన్యంతో పాటు రాఘవులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో లాబ్స్, అన్ని రకముల మూత్ర పరీక్షలు, చిన్న పిల్లలను ప్రత్యేకంగా చూడబడుననీ అన్నారు. 24 గంటల డాక్టర్ల పర్యవెక్షణలో అత్యవసరమైన వైద్యము అందించబడుతుందని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగత్ సింగ్, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ తదతరులు పాల్గొన్నారు.



## ఐద్వా సేకరించిన వస్తువులు బివికె ట్రస్ట్కు అందజేత

వైరా, సెప్టెంబర్05,(ప్రభాతవార్త):

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్ధం సేకరించిన బట్టలు, బియ్యం, బిస్కెట్లు తదితర నిత్యవసర వస్తువులను గురువారం వరద బాధితులకు పంపిణీ చేయడానికి ఖమ్మం బివికె ట్రస్ట్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వలన వచ్చిన మున్నేరు వరదలకు సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేయడానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, పారుపల్లి రూన్సి, వసుంధర, మాదినేని లక్ష్మీ, పత్తిపాక సులోచన, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి నేనున్నాను, ఎమ్మెల్యే భరోసా

### ఎమ్మెల్యే కృషిని అభినందిస్తున్న మండల ప్రజలు

కారేపల్లి, సెప్టెంబర్ 05, (ప్రభాతవార్త) :

భారీ వరద ఉధృతికి యువ శాస్త్రవేత్త అశ్విని తండ్రి మోతిలాల్ ఇరువురు కారులో కొట్టుకుపోయిన గల్లంతయ్యారని ఘటన ఈ ప్రాంతంలో ప్రజలను మనోవేదనకు గురిచేసిన గ్రామంలో గ్రామం మొత్తం ఎంతో ఆత్రుతతో నిరీక్షిస్తున్న సమయంలో ఆహాకీ కోసం ప్రయత్నిస్తూనే బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నేనున్నానంటూ 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన తీరు పట్ల స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కృషిని ప్రశంసిస్తున్నారు వరదల్లో మండలం అతలాకుతలమవుతుంటే నిరంతరం అధికారులతో పర్యవేక్షణ ఒకవైపు, రాష్ట్రవ్యాప్తంగా



సంచలన సృష్టించిన యువ శాస్త్రవేత్త మృతి మరొకవైపు జరిగిన నేపథ్యంలో మొక్కవోని దీక్షతో రెండింటిని సమాంతరం చేసుకుంటూ తన సేవలని ప్రజలకు అందించారు ఎమ్మెల్యే వరద నీటిలో గల్లంతై మృతి చెందిన తండ్రి కూతురు మోతిలాల్, అశ్విని కుటుంబానికి రాష్ట్రం మొత్తం అండగా ఉందని చాటి చెప్పేందుకు చేసిన కృషి అనిర్వచనియం అని మండల వాసులు బహిరంగంగానే కొనియా డుతున్నారు. గంగారం తండా గ్రామానికి వచ్చి మృతులకు నివాళులు తెలియజేసి వారి కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించారు. తక్షణ సహాయం కింద 50 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. అంతటితో ఊరుకోకుండా విషయాన్ని ఖమ్మం జిల్లా మంత్రుల దృష్టికి తీసుకొని వెళ్లి అవసరమైన పరిహారాన్ని అందించాలని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా మంత్రుల సహకారంతో గంగారం తండా కు తీసుకొని వచ్చి సాక్షాత్తు ముఖ్యమంత్రి మీ కుటుంబానికి భరోసా ఉన్నాను అని తెలియజేయడం వెనుక గిరిజన కుటుంబం, ప్రజల పైన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కు ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుంది అని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. యువ శాస్త్రవేత్త మృతి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించడంతో ప్రతిపక్షాలు దురదృష్టవశాత్తు జరిగిన సంఘటనను రాజకీయ కోణంలో విమర్శలు చేయకుండా అడ్డుకోవడమే కాకుండా, ఒకానొక సందర్భంలో హరీష్ రావు గంగారం తండా పర్యటన సిద్ధమయ్యారు. ఇవన్నీ ముఖ్యమంత్రి పర్యటనతో పటాపంచలు అయిపోయాయి. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఆలస్యం చేయకుండా వెంటనే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి బాధితులకు నష్టపరిహారం చెక్కులను అందించేందుకు వచ్చిన ఎమ్మెల్యే నిబద్ధతకు, గిరిజన కుటుంబానికి అండగా నిలవాలని ఉన్న తపనకు, కాంగ్రెస్ శ్రేణులతో పాటు మండల ప్రజలు సైతం మెచ్చుకుంటున్నారు. పేరుపల్లి వద్ద బుగ్గ బాబు పొంగిపొర్లడంతో సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలోకి నీళ్లు చేరుకున్నాయి అని తెలియడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని స్వయంగా నీళ్లలో తిరుగుతూ వరద పరిస్థితిని పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి హామీ ఇచ్చారు ఇలాంటి సంఘటనలతో మండల ప్రజలు ఎమ్మెల్యే సేవల్ని పొగుడుతున్నారు.

## గుండెపోటు వచ్చిన వ్యక్తిని తక్షణమే సీపీఆర్ చేసి బ్రతికించిన వైనం

పాల్వంచ టౌన్,(ప్రభాతవార్త):

పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్కు చెందిన నటరాజ్ సెంటర్లోని రియల్ ఎస్టేట్ కార్యాలయంలో కడలి సత్యనారాయణ పనిచేస్తున్నాడు. రోజులాగే తన పనులు ముగించుకొని బుధవారం సత్యనారాయణ ఇంటికి వెళుతున్న క్రమంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన కాంపెల్లి కనకేష్ పటేల్, చింతా నాగరాజు సత్యనారాయణకు సిపిఆర్ చేశారు. కాసేపటికి సత్యనారాయణ స్పృహలోకి వచ్చాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని సిపిఆర్, చేసి ప్రాణాలు కాపాడిన కాంపెల్లి కనకేష్ పటేల్ను, చింత నాగరాజును పాల్వంచ ప్రజలు అభినందిస్తున్నారు.

## కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎవరికి..?

### - సీనియర్లకేనా.. ఎస్సీ, ఎస్టీ, బిసి, బలహీనవర్గాలకు అవకాశం ఉందా..?

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడి పదవి ఎవరికి వరించేనో..?

*కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో గత వారం నుండి గ్రామ పంచాయితీ ఎలక్షన్లు సమీపిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ మండల కమిటి అధ్యక్ష పదవి ఎవరికి వరించేనో అనే విషయంపై కాంగ్రెస్ నాయకుల్లో గుసగుసలు మొదలయ్యాయి. ఈ మండల అధ్యక్ష పదవి సామాజిక వర్గానికా లేదా ఎస్సీ, ఎస్టీ, బిసిలలో ఎవరికైనా వరించనున్నదా అనే అంశంపై కాంగ్రెస్



సీనియర్ నాయకులలో మరియు మొదటి నుంచి కాంగ్రెస్‌ను నమ్ముకొని ఉన్న నాయకులలో, లేదా ఇరు వర్గాల నుండి వచ్చిన నాయకులలో ఎవరికి వరించునో అనే విషయంపై హాట్ టాపిక్ కల్లూరు మండలంలో వారం రోజుల నుండి నడుస్తుంది. ఈ విషయంలో నేనంటే నేను అంటూ అంతర్గత వ్యవహారాలతో కొందరైతే మరి కొందరు అధిష్టానం వైపు ఎదురుచూస్తున్నారు. ఈ మండల అధ్యక్షుడి పదవిపై గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఏమైనా మార్పు వచ్చే అవకాశం ఉందా, ఈ పంచాయితీ ఎలక్షన్లో పనిచేయుటకు ఈ పదవి ముఖ్యమా గ్రామ పంచాయితీ ఎలక్షన్లో వర్గ బేధాలు జరిగే అవకాశాలు కార్యకర్తల్లో మరియు నాయకుల్లో కనిపిస్తున్నవి. గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామాలలో కార్యకర్తల పనితీరు, నాయకుల పనితీరుపై అసంతృప్తి కనిపిస్తుంది. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో ఏకతాటిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉంటారా, లేదా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా కొంత మంది కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. స్థానిక సంస్థల్లో గ్రామపంచాయితీ ప్రెసిడెంట్ స్థానాలు ఏ వర్గం వారు ఆ వర్గానికా అందరూ కూర్చొని వ్యవహరించడమా అన్న విషయంపై చర్చలు రహస్యంగా సాగుతున్నట్లు తెలిసింది. మండలంలో ఇప్పటికే కొంత మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహంగా ఎడంగా ఉంటున్నారు. ఈ గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఏమి జరుగుతుందా, మండల కమిటి ఎవరికి వరిస్తుంది అని అందరూ ఆశగా ఎదురుచూస్తున్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

*కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

కల్లూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం 500 మట్టి గణపతి విగ్రహాలను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను పూజించి, వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని కల్లూరు మండలంలో 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, యువ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, యాసా శ్రీకాంత్, తురాబ్ అలీ, ఎస్.కె. ఉస్మాన్, సంగం రామకృష్ణ, నల్లగట్ల కిషోర్, బైర్ల కాంతారావు, దామాల సురేష్, నరసింహాచారి, పుల్లాచారి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లక్ష్య స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*పెనుబల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియం. బంజర్‌లో గల లక్ష్య టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారమెత్తి పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శించిన కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాలగాని ఈశ్వర్ దంపతులతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కీప్ వెల్‌డన్ ఎంపిడిఓ

### - ఎంపిడిఓను అభినందించిన కలెక్టర్

*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*



తనకు కేటాయించిన డివిజన్‌లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తున్న ఎంపిడిఓ ఎం. చంద్రమౌళిని జిల్లా కలెక్టర్ అభినందించారు. గత నాలుగు రోజుల నుండి విధి నిర్వహణలో భాగంగా పేరుకుపోయిన బురదను సిబ్బందితో చేయిస్తుండగా గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి కీప్ వెల్‌డన్ అంటూ ఎంపిడిఓను అభినందించారు.




## పోషక విలువలుగల ఆహారాన్ని పిల్లలకు అందించండి

*సత్తుపల్లి, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం పోషణ అభియన్ మాసంలో భాగంగా సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని గంగారం సర్కిల్ ప రిధిలోని బేతుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులతో పోషణ అభియాన్‌పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగాజలం మాట్లాడుతూ తల్లులకు మరియు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్నటువంటి బలవర్ధమకైన పోషకాహార పదార్థాలను అందించాలని ఈ సందర్భంగా ఆమె టీచర్లకు సూచించారు. అదే విధంగా 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మరియు 7వ నెల లో తల్లిపాలతో పాటు అధనపు ఆహారం పిల్లలకు అందించాలని ఆమె సూచించారు. శామ్‌మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి బలవర్ధకమైన ఆహారం అందివాలని ఈ సందర్భంగా తల్లులకు సూపర్‌వైజర్ గంగాజలం సూచించారు. ఈ సందర్భంగా పోషణ అభియాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌తో పాటు నాగలక్ష్మీ, కమల, కాంతమ్మ, నాగేంద్రమ్మ, ఆయాలు, ఆశా వర్కర్, పాపా మరియు తల్లులు హాజరైనారు.



# వరద బాధితులకు "బండి" బరోషా

### దాతృత్వంతో ముందుకు వచ్చి రూ. 1 కోటి విరాళం అందజేత

### వైద్య శిబిరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సింధూ హాస్పిటల్ సిబ్బంది

*సత్తుపల్లి, ఆగస్టు 05, (ప్రభాతవార్త):*

తుఫాను ప్రభావం మూలంగా ఆంధ్రా , తెలంగాణ రాష్ట్రాల్లోని ఖమ్మం మరియు విజయవాడ ప్రాంతాలను వరద చుట్టుముట్టడంతో ఎంతో మంది ప్రజలు వరదల్లో చిక్కుకొని అల్లాడుతున్న వరద బాధితులకు మానవతా దృక్పధంతో గొప్ప మనసుతో తానున్నాను అంటూ ముందుకు వచ్చి తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల బాధితులకు హెట్రో డ్రగ్ అధినేత, ప్రముఖ వ్యాపార వేత్త, రాజ్య సభ్యులు డా. బండి పార్థ సారథిరెడ్డి గురువారం రూ. 2 కోట్ల చెక్కును వరద బాధితులకు సహాయార్థం అందజేయడం జరిగింది. ఖమ్మంజిల్లా కలెక్టర్ ముజ్ఞుముల్ ఖాన్‌కు రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి రూ. 1 కోటి చెక్కును మరో కోటి రూపాయలు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి వరద ప్రభావంతో దెబ్బతిన్న బాధితులకు సహాయార్థం ముందుకు వచ్చి ఈ విరాళాలను అందజేసి గొప్ప దాతృత్వంగల మహోన్నత వ్యక్తిగా ఆయన సమాజంలో నిలిచారు. ఖమ్మంజిల్లావాసిగా సత్తుపల్లి నియోజకవర్గం, కందుకూరి గ్రామానికి చెందిన బండి పార్థసారథిరెడ్డి జన్మనిచ్చినటువంటి నియోజకవర్గంతో పాటు తన జిల్లాలో ఎలాంటి విపత్తులు ఎదరైనా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా తాను ఉన్నానంటూ మానవత్వంతో ముందుకు వచ్చి గత కొన్నేళ్లనుండి వస్తు రూపేనా, ఆర్థికంగా సహాయ, సహకారాలు అందిస్తూ ఈ ప్రాంత వాసుల గుండెల్లో చెరగని ముద్రవేసుకుంటూ పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారు. ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డగా జన్మించి ఒక పారిశ్రామిక వేత్తగా హెట్రో సంస్థను స్థాపించి తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఖండాంతరాలకు విస్తరింపజేసి అగ్ర ప్రపంచ దేశాల్లో పారిశ్రామిక రంగాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను ఏర్పాటు చేసుకొని రాణిస్తున్నటువంటి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి గతంలో కూడా ఖమ్మంజిల్లాలో వరదలు సంభవించినప్పుడు కలెక్టర్‌కు రూ.1 కోటి విరాళం అందించిన సంఘతి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరదలు సంభవించినప్పుడు కూడా అక్కడ కలెక్టర్ కూడా రూ. కోటి విరాళం అందజేయడం జరిగింది. ఖమ్మం, పాలేరు ప్రాంతాల్లో ప్రస్తుతం వరద ప్రభావంగా ప్రజలను అతలాకుతలం చేసి రోడ్డునపడిన వరద బాధితులకు వారి సహాయార్థం కలెక్టర్‌కు రూ.1 కోటి విరాళం అందజేయడమే కాకుండా వారి కుమార్తె సింధూ పేరుతో హైదరాబాదులో అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించిన హాస్పిటల్‌లోని మందులు, వైద్య బృందాలను కలెక్టర్‌కు అందుబాటులో ఉంచి వరద ప్రభావంగా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు ఇక్కడే ఉండి వారికి సహాయ, సహకారాలు అందించేందుకు బండి పార్థసారథిరెడ్డి ఈ ఏర్పాట్లు చేయడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గమే కాకుండా ఖమ్మంజిల్లా వాసులకు ఎలాంటి ఆపదలు వచ్చినా తానున్నాంటూ ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తున్న రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి ఈ ప్రాంత వాసులుగా జన్మించడం ఈ ప్రాంత వాసులు చేసుకున్న పుణ్యమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూ. కోటి విరాళం కలెక్టర్‌కు అ oదిస్తున్న సమయంలో ఎంపి పార్థసారథిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు డిఎంఅండ్ హెచ్‌వో లు



# బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధేశాల మేరకు గురువారం సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామాలలో వరద బాధితులకు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేసారు. ఆయా



గ్రామాలలో బాధితుల ఇళ్ళకు వెళ్ళి వారు పరామర్శించారు. అవసరమైన నిత్యావసర సరుకులు, దప్పుట్లు, చీరలు వారు పంపిణీ చేసి ఓదార్చారు. మీరెవ్వరు అధైర్యపడవద్దని, మీకు మేము అండగా ఉంటామని బాధితులకు వారు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, వల్లాల రాధాకృష్ణ, కంజుల మోహన్‌రెడ్డి, గరిడేపల్లి రామారావు, కొమ్మూరి నరేష్, నేలకొండపల్లి ఎంపిడివో ఎం.యర్రయ్య, మండల తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆరైలు ఆలస్యం మధుసూదనరావు, రవికుమార్, ఎంపివో శివ, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, మండల ఐకేపి ఏపియం బి.అశోకరాణి పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన మందులు అమ్మాలి

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

వినియోగదారులకు నాణ్యమైన మందులను అమ్మాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు.గురువారం కామేపల్లి మండలంలోని పలు కార్యక్రమాలలో ఆయనతో పాటు టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.కొత్త లింగాల క్రాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ షాపును ప్రారంభించారు.అనంతరం పండితాపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.రంగయ్య మృతి చెందడం కాంగ్రెస్ పార్టీ కి తీరని నష్టమని అన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారికి మనోధైర్యం కల్పించారు.అలాగే కొత్త లింగాల ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన హెచ్ రాములు కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు.ఇదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఉండాడి మల్లేష్ కుటుంబాన్ని కూడా పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, ఎస్.కె ఫత్తే అహ్మద్, సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, దేవండ్ల రామకృష్ణ, ఇట్టా శ్రీను, బానోతు నరసింహా నాయక్, చల్ల మల్లయ్య, జక్కంపుడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి శ్రీనివాస్, బత్తుల ఉపేందర్, ఎం.మహేష్, డి.వేణు ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, ఎరుకల రమేష్, కాటయ్య, గుండ్ల రమేష్, ఎం.ప్రేమ్ కుమార్,ఎరుకల రాములు, నాగండ్ల జగ్గయ్య,భూక్యా నాగేందర్‌బాబు నాయక్ ,బి.శేఖర్, బుచ్చయ్య,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య మృతి

## నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య,గోపాల్‌రెడ్డి,మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు అంబడిపూడి రంగయ్య (84) గురువారం తెల్లవారుజామున మృతిచెందారు.



రంగయ్య కు భార్య, కుమారుడు,కుమార్తెకలరు.రంగయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా,నీటి సంఘ డైరెక్టర్‌గా,సొసైటీ డైరెక్టర్‌గా పనిచేశారు.పార్టీ అభివృద్ధికి, ప్రజలు,రైతుల సమస్యల పరిష్కారానికి,వారి అభ్యున్నతికి కృషి చేసి తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందారు.రంగయ్య మృతదేహంా పైఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి



మహేందర్‌కుమార్,షేక్ ఫత్తే అహ్మద్,మద్దినేని రమేష్‌బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ,మాజీ ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య,రాంరెడ్డి జగన్నాథరెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అంబడిపూడి రంగయ్య మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,అంబడిపూడి వెంకటేశ్వర్లు,నాగండ్ల జగ్గయ్య,నాయకులు దేవండ్ల రమకృష్ణ, బానోతు నరసింహ నాయక్, చల్ల మల్లయ్య, జక్కంపుడి వెంకటేశ్వర్లు,అంబడిపూడి శ్రీనివాస్, బత్తుల ఉపేందర్, ఎం.మహేష్,డి.వేణు,ఎమ్మార్పీ ఎస్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, ఎరుకల రమేష్, కాటయ్య, గుండ్ల రమేష్, ఎం.ప్రేమ్ కుమార్,ఎరుకల రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తమ్మినేని సీతయ్య కుమార్తై తమ్మినేని భవ్య శ్రీ మరణించారు.అదే విధంగా ఇటీవల మృతి చెందిన గార్ల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఇమ్మడి గోవిందం మాతృమూర్తి ఇమ్మడి సాయమ్మ దశదిన కర్మ కార్యక్రమాలలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ప్రగఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ధనియాకుల రామారావు,ఇమ్మడి గోవిందు, బానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, తమ్మినేని సీతయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఇంజం వెంకటేశ్వర్లు, కుర్రి హనుమంతరావు, ఇమ్మడి రమేష్, ఇమ్మడి రామనాథం, ఎర్రబోయిన బిక్షమయ్య,జడ శ్రీను, చింత ఎల్లయ్య, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, గోను బజారయ్య, గ్యాంగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 700 వరద బాధిత కుటుంబాలకు ఆహార పొట్లాలు పంపిణీ

*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :*

ఖమ్మం దానవాయిగూడెం కాలనీ, రామన్న పేట, రామన్న పేట



కాలనీలలో ఇటీవల వచ్చిన మున్నేరు వరదల కారణంగా ముంపునకు గురైన సుమారు 700 కుటుంబాలకు ఆహార పొట్లాలను విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఖమ్మం డివిజనల్ ఇంజనీర్ ఎన్.రామారావు, కొత్త లింగాల, రఘునాథపాలెం సబ్ డివిజన్లకు చెందిన ఏడీలు, ఏఈలు, వైవి ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

## - జిల్లా సిపియం కార్యదర్శి నున్నా

*ముదిగొండ సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :*

వరద బాధితుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, జిల్లా సిపియం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని మచ్చ వీరయ్య భవనంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం , ప్రతిపక్షం ఒకరినొకరు విమర్శించుకుంటూ బాధితుల్ని ఆదుకోవాల్సిన తరుణంలో సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణమే లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని సమావేశానికి అధ్యక్షత వహించిన కందుల భాస్కరరావు సమక్షంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు, పురోషోత్తం నాయకులు టియస్ కల్యాణ్, వి. భద్రయ్య, ఇ. నాగేశ్వరరావు, యం. వెంకయ్య, యం. పద్మావతి, యం. దామోదర్, ఆర్. శ్రీనివాసరారు, కె. ఉపేందర్, అరుణ, పి. ప్రభావతి, యం నారాయణ, బి. రాజు, యం.సతీష్, సిహెచ్. వెంకటేశ్వర్లు, పి. సాయి తదితరులు పాల్గొన్నారు.



# అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం..







## రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

ముంపు బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎవ్వరూ అధైర్యపడొద్దని రాష్ట్ర, రెవిన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి, జలగంనగర్, పెద్దతండ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఇంటింటికి తిరిగి వరద ప్రభావం ఇండ్ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్యచర్యలు వేగవంతం చేయాలన్నారు. ఫైర్ ఇంజన్ల సహాయంతో ఇండ్లలోని బురద శుభ్రం చేయాలన్నారు. వీధులు, తక్షణ సహాయం, బాధితుల వివరాల సేకరణపై అధికారులకు తగు సూచనలు చేశారు. నష్టపోయిన ప్రతి ఇంటికి సహాయం అందిస్తామన్నారు. అధికారులు సర్వే ప్రక్రియ వెంటనే చేపట్టి, నష్ట అంచనా పూర్తి చేయాలన్నారు. సర్టిఫికేట్లు, పుస్తకాలు, నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామన్నారు. తడిసిన బియ్యం స్థానే సన్నబియ్యం అందిస్తామన్నారు. విద్యుత్ స్థంబాలు,తీగల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. మోటర్ సైకిల్‌పై మంత్రి కాలనీల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.



## రైతులకు అండగా ఉండి ఆదుకుంటాం

### వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి తుమ్మల

**మధిరరూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**

రైతులకు తమ ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. గురువారం మధిర మండలం చిలుకూరు గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించి ఇటీవల వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా పత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ పంటలను పరిశీలించి సమస్యలను తెలుసుకొనేందుకే తాను వచ్చాయని రైతులెవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి తమకు నివేదించాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ విజయచంద్ర, ఏవో డీఎన్‌కే.శ్రీనివాసరావు, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రైతుబంధు జిల్లా మాజీ కన్వీనర్ నలమల వెంకటేశ్వరరావు, నాయకులు మొండితోక సుధాకర్, మల్లాది వాసు, సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, కర్నాటి రామారావు, మాదాల రామారావు, నెల్లూరి రవి, నిడమానూరి వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.


## ఎర్రుపాలెంలో మంత్రి తుమ్మల పర్యటన

**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన పంటలను పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎర్రుపాలెం మండలంలో పర్యటనలో భాగంగా మేనవోలు గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలోని రైతుల పంట పొలాలను పరిశీలించవలసి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల కార్యక్రమాన్ని రద్దు చేసు కొన్నారు. చిలుకూరు గ్రామంలో వరద ముప్పు ప్రాంతాల్లో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్న ముఖ్య నాయకులు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, నల్లమల్ల వెంకటేశ్వరావు, పాల్గొన్న స్థానిక ముఖ్య నాయకులు ఎర్రిపాలెం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి. పీసీసీ సభ్యులు సేలం ప్రతాపరెడ్డి బండారు నరసింహారావు అనుముల కృష్ణారావు సేలం శ్రీనివాసరెడ్డి ఎర్రమల పూర్ణ చంద్ర రెడ్డి బొగ్గులు గోవర్ధన్ రెడ్డి గంటా శ్రీనివాసరావు మల్లెల లక్ష్మణరావు దేవరకొండ రాజీవ్ గాంధీ వేజెండ్ల సాయికుమార్ వివిధ గ్రామాల రైతులు నాయకులు పాల్గొన్నారు.

## రామయ్యసేవలో మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని గురువారం మాజీ కేంద్ర మంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్ దర్శిం చుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి, పట్టణ ఎస్సై విజయలక్ష్మి ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఎంపీ వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీవనోపాధికి ఐటిడిఏ సహకారం

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన మహిళలు సొసైటీగా ఏర్పడి సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకుని జీవనోపాది పెంపొందించుకోవడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామానికి చెందిన దుర్గాభవాని సెంట్రిల్ యూనిట్ సభ్యులకు ఎంఎస్‌ఎంఈ యూనిట్ పథకం ద్వారా మంజూరైన రూ.25లక్షల బ్యాంకు చెక్కును వారికి అందజేశారు. ఐదుగురు మహిళలు సొసైటీ ఏర్పాటు చేసుకుని సెంట్రింగ్ యూనిట్ ద్వారా చుట్టుపక్కల గ్రామాలలోనే కాకుండా వారికి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గ్రామాలు అందుబాటులో ఉండడంతో సెంట్రింగ్‌కు ఉపయోగపడే సామాన్లు సరసమైన ధరలకు అద్దెకిచ్చి ఉపాధి పొంది జీవనోపాధి పెంపొందించుకోవడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ పరిశ్రమ స్థాపించుకోవడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ పరిశ్రమ స్థాపించుకోవడానికి యూనిట్ కాస్ట్ రూ.25లక్షలు, 15 లక్షలు సబ్సిడీ లభించిందని, సెల్ఫ్ కంట్రిబ్యూషన్ రూ.2,50,000, మిగతాది బ్యాంకు ద్వారా రూ.7,50వేలు రుణం తీసుకుని ఈ పరిశ్రమ నెలకొల్పుకున్నారని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇంకెవరైనా గిరిజన మహిళలు సొసైటీగా ఏర్పడి ముందుకు వస్తే తప్పకుండా చేయూత అందించి తప్పనిసరిగా సొంతంగా ఎంఎస్‌ఎంఏ యూనిట్ ద్వారా వారికి నచ్చిన పరిశ్రమలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు అవకా వెంకటమ్మ, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్5 - ప్రభాతవార్త:**

వరదనీటిని దిగువకు విడుదల చేయడానికి కిన్నెరసాని ప్రాజెక్టు గేట్లను ఎత్తడంతో వరదల్లో చిక్కుకుపోయిన వ్యక్తులను ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి. బుధవారం పశువులను కాసేందుకు వెళ్లిన ఏడుగురు వ్యక్తుల్లో ఆరుగురు సురక్షితంగా బయటకు వచ్చారు. జారె సాయి అనే వ్యక్తి నీటిలో గల్లంతయ్యాడు. అతడి ఆచూకీ కోసం గురువారం ఐదుగురు వ్యక్తులు వెళ్లగా వరదనీటి విడుదలకు కిన్నెరసాని గేట్లను ఎత్తడంతో నీటి ప్రవాహం మధ్యలో చిక్కుకుపోయారు. విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశాల మేరకు అధికారులు వారికి ఆహారం, తాగునీటిని డ్రోన్ల సాయంతో అందజేశారు. వారిని క్షేమంగా బయటకు తీసుకురావడానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. కలెక్టర్ కిన్నెరసాని, కేటీపీఎస్ అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు గేట్లను కిందకి దించి నీటి ప్రవాహాన్ని ఆపాలని సూచించడంతో అధికారులు స్పందించి గేట్లను దించడంతో వరద నీటి ఉదృతి తగ్గింది. రెస్క్యూ బృందాలు వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చారు.

## భక్తి శ్రద్ధలతో ఆదివాసీల కొత్తల పండుగ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఆదివాసీల సాంప్రదాయాలు, సంస్కృతికి అనుగుణంగా మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో గ్రామస్తులంతా కలిసి గురువారం కొత్తల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి యేటా పంటలు వేసిన సమయంలో ఈ పండుగను నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తుంది. తాము వేసిన పంటలు మంచిగా పండి తమకు ఆర్థికంగా లబ్ది చేకూరాలని వారు ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గ్రామంలో దేవతలకు పూజలు చేస్తారు. గ్రామస్తులంతా ఆనందోత్సాహాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కారం నర్సింహారావు, గణపతి, కారం శ్రీను, ఇర్ప మల్లూరు, కోటేశ్వరరావు, రాముడు, కనకమ్మ, మంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగాలు ఇవ్వాలని సోలార్ ప్లాంట్ ముందు ధర్నా

**సంఘీభావం తెలిపిన మాజీ సర్పంచులు మాజీ జడ్పిటిసి**

**సీఐ జోక్యంతో ఆందోళన వాయిదా వేసిన యూనియన్ నాయకులు**

***కారేపలి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :***

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ పరిధిలో సింగరేణి కాలరీస్ సంస్థ నిర్వహిస్తున్న సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న 35 మంది సెక్యూరిటీ గార్డులను అక్రమంగా తొలగించడానికి నిరసిస్తూ గురువారం సోలార్ ప్లాంట్ ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపిన వారిలోమాజీలు జడ్పిటిసి, వాంకుడోత్ జగన్ నాయక్, ఉసిరికాయలపల్లి, మాజీ సర్పంచులు, భానోత్ బన్సీలాల్ భాగ్యనగర్, ఇస్లావత్ బన్సీలాల్, పోలంపల్లి, మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్, గూగులోత్ సక్రు, కాంగ్రెస్ నాయకులు బోడ రవి, ఉన్నారు కాగా ఆదివాసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పూనెం, శివరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు తేజు లు పాల్గొని మాట్లాడుతూ ఇక్కడ నిర్వాసితులుగా భూములు కోల్పోయిన వాళ్ల సింగరేణి కాలుష్యానికి బాంబుల శబ్దానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న భూనిర్వాసితుల, పిల్లలు సోలార్ ప్లాంట్ లో సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారన్నారు గత 8 నెలలుగా పని చేయించుకుని గత మూడు రోజులగా సెక్యూరిటీ గార్డను తొలగించడం అన్యాయమని అక్రమం అని అన్నారు. తొలగించిన సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు కాగాకారేపల్లి ఎస్సై రాజారాం సోలార్ ప్లాంటు ముందు జరుగుతున్న ఆందోళన దగ్గరకు వచ్చి నాయకులతో చర్చించారు. ఈ విషయమై కారేపల్లి, సిఐ కలిసిన మాజీ ప్రజా ప్రతినిధులతో యూనియన్ నాయకులతో చర్చించి సోలార్ కాంట్రాక్టర్ అనిల్ తో ఫోన్లో మాట్లాడిన తర్వాత శనివారం మాట్లాడదామని తెలపడంతో ఆందోళనను విరమించారు జరిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐఎఫ్ టి యు, యూనియన్ నాయకులు అబ్దుల్ నబి షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డులు, గాంధీ ఏ కిరణ్ జి శివ లాల్ కుమార్, వీరేందర్ సింగ్ వాసం కిషోర్ కే శ్రీను ఆర్ వెంకటేశ్వర్లు కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి సంత బహిరంగ వేలం

***కారేపల్లి, సెప్టెంబర్ 05,, ప్రభాతవార్త :***

కారేపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతను బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ప్రకటనను ఆలయ ఆవరణలో ఏర్పాటు చేశారు కారేపల్లి సంతలో పశువులు, మేకలు, గొర్రెలు, తాజా పానీయములు, ఇతర దుకాణాల కొనుగోలు అమ్మకందాల వద్ద రుసుములు వసూలు చేసుకొనుటకు పొందే లైసెన్స్ హక్కులను సెప్టెంబర్ ఆరవ తేదీ ఆలయ ఆవరణలో దేవదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ హక్కులను సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం ద్వారా అందజేయబడుతుందన్నారు ఈ వేలంలో పాల్గొనదలచిన వారు సెప్టెంబర్ నాలుగవ తేదీ వరకు టెండర్ షెడ్యూలు పొందాలన్నారు. సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 10 గంటల 30 నిమిషాల వరకు పొందిన షెడ్యూల్ లను స్వీకరించడం జరుగుతుందన్నారు ఈ వేలంకు ప్రథమ ధారావతుగా 50 వేల రూపాయలు నిర్ణయించడం అయినదని, ఈ ధారావతు మొత్తాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కారేపల్లి పేరు మీద డీడీ తీసి, దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు కలర్ నకలు ఇవ్వాలన్నారు. ఈ వేలం హక్కులు ఒక సంవత్సర కాల పరిమితి 06.09.2024 నుండి 05.09.2025 వరకు ఉంటాయన్నారు ఇతర వివరాలకు ఆలయ వద్ద సిబ్బంది సంప్రదంచాలని కోరారు.



## వరద బాధితులకు సహాయం చేసిన పూజారులు

***కారేపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :***

గత ఐదు రోజుల నుంచి ఎడతెరిసి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం పట్టణంలోని మున్నేరు వాగు పక్కన ఉన్నటువంటి వారు ఇండ్లు వరదతో నిండిపోవడంతో నిలువ నీడ లేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మేము సైతం సహాయానికి ముందుంటామని కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ, ఉపాధ్యక్షులు వేములపల్లి సురేష్‌శర్మ, కార్యదర్శి గణపతి పట్ల లక్ష్మీనారాయణ, కోశాధికారి గణపతి బట్ల మధుసూదన శర్మల ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని బ్రాహ్మణ సంఘం అద్యక్షులు మార్త ప్రసాద్ కి గురువారం పదివేల రూపాయలు నగదు, నాలుగు క్వింటాల రైసు, వందమందికి సరిపోను దుస్తులు అందజేయడం జరిగిందని అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ తెలియజేశారు.



# పునరావాస కేంద్రంలో బాధితులకు ఏర్పాట్లు

**భోజనం, వసతి ఏర్పాటు చేసిన పంచాయితీ కార్యదర్శి**

**బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**సిపిఎం నేత నరేంద్ర**

***కారేపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :***

సింగరేణి మండలం పేరేపల్లి గ్రామపంచాయతీలో నీట మునిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరద బాధితులను పేరుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పునరావసకేంద్రం ఏర్పాటు చేయగా బుధవారం పేరుపల్లి పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కారేపల్లి పంచాయతీ కార్యదర్శి భూక్య తిలక్ కిషోర్ బజ్జు తండా పంచాయతీ కార్యదర్శి భూక్య రాకేష్‌లు పునరావాస కేంద్ర ఏర్పాట్లును పరిశీలిస్తున్నారు బుధవారం ఉధృతిగా ప్రనరావాస కేంద్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. బుధవారం ఉధృతిగా ప్రవహించిన బుగ్గ వాగు పూర్తిగా తగ్గుముఖం పట్టింది డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వరద నీరు దిగువ వాగు లోకి వెళ్లిపోయాయి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మండల తాసిల్దార్ ఎస్ సంపత్ కుమార్ ఆర్ ఐ నరసింహారావు లు పరిశీలించారు పునరావస కేంద్రం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు అనంతరం అధికారులు రావూరి శ్రీనివాసరావును బాధిత కుటుంబాలకు స్వయంగా బాధితులకు భోజనం ఏర్పాట్లను చూశారు కాగా సిపిఎం సింగరేణజ మండల కమీటీ ఆధ్వర్యంలో పునరావాస శిబిరాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్బంగా కే నరేంద్ర మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ లోకి నీళ్లు రావడం పక్కనే ఉన్న వాగు పొంగటంతో ఈ ఘటన జరిగిందని అయితే ఈ ఘటన పగటిపూట జరగటం వల్ల కొంతమేర ఆస్తి నష్టం జరిగిన ప్రాణ నష్టం జరగలేదని అదే రాత్రిపూట జరిగి ఉంటే ఊహించడానికే భయంగా ఉందన్నారు ఈ భయంతోటే బాధితులు కాలం వెళ్ళదీస్తున్నారని నిత్యవసర సరుకులు సామాన్లు కొంతమేర రక్షించు కొన్నప్పటికి ముంపు తరావత వచ్చే సమస్యలను తలుచుకొని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు, అధికారులు, రాజకీయ నాయకులు, సకాలంలో స్పందించి వారికి ధైర్యం చెప్పి పునరావాస కేంద్రానికి తరలించినప్పటికీ ఈ డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిన తర్వాత ఇలా ముంపునకు గురి కావడం రెండో సారి అని తెలిపారు వరద వచ్చినప్పుడు భవిష్యత్తులోనూ ఇలాంటి మునకలు తప్పని పరిస్థితిని తులుచుకొని మా పరిస్థితి ఏమిటని బాధితులు వాపోతున్నారు అందుకే ప్రభుత్వం ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మునక నుంచి కాపాడుకొనుటకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని కే నరేంద్ర విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల హక్కులకోసం పోరాడిన వ్యక్తి కొమరయ్య

***సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:***

సింగరేణి కార్మికుల సమస్యల కోసం, వారి హక్కుల సాధన కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి తన జీవితాన్ని కార్మికుల కోసం త్యాగం చేసిన వీరుడు కామ్రేడ్ మనుబోతుల కొమరయ్య అని ఆయన ఆశయ సాధన కోసం సింగరేణి కార్మికులు నిరంతరం పోరాటాలకు సిద్దం కావాలని



సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య అధ్యక్షతన గురువారం కామ్రేడ్ కొమరయ్య 28వ వర్దంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దండు మాట్లాడుతూ 1947 నుండి 48 వరకు జైలు జీవితం గడిపిన కోమరయ్య 49వ వరకు అజ్ఞాత జీవనం గడిపి సింగరేణి కార్మికుల హక్కుల కోసం తుదిశ్వాస వరకు పోరాడిన వ్యక్తి కొమరయ్య అని ఆయన అన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మికుల చట్టాలు కాపాడుకుంటూ నిరంతరం పోరాడిన ధన్య జీవి అని ఆయన చూపించిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యమ్రంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఫిట్ కార్యదర్శి నర్సింహారావు, రామకృష్ణ, యోబు, ఏఐటి యుసి నాయకులు కె. వెంకటేశ్వర్లు, సూర్య ప్రకాష్, మల్లిఖార్జున్, సత్య నారాయణ, అశోక్, రాజశేఖర్, భద్రు, శ్రీనివాస్, నరేందర్, బాలసుబ్రహ్మణ్యం, ధానియేలు, రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం చేసిన డిఎం

***సత్తుపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:***

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ ఉపాధ్యాయురాలికి గురువారం సన్మానం చేయడం జరిగింది.ఐ. పద్మకుమారి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ నిత్యం బస్సులో ప్రయాణం చేస్తూ విధులు నిర్వహిస్తోంది. ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ గత 19 సంవత్సరాలుగా నిత్యం బస్సులో ప్రయాణం చేస్తున్న ఐ. పద్మకుమారిని డిఎం రాజ్యలక్ష్మీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అదే విధంగా



ప్రతి రోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయులందరికీ పుష్పగుచ్చాలు అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, స్టేషన్ మేనేజర్ చందర్రావు, విపివో ఆనందరావు,పి. సుబ్బారావు, ఏడిసీలు బాలస్వామి, వెంకటయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

**విశ్వశాంతిలో ఉపాధ్యాయులకు సన్మానం :**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశ్వశాంతి విద్యాలయంలో ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చదువు ప్రధాన్యత గురించి విద్యార్థులకు ప్రిన్సిపల్ నాగేశ్వరరావు వివరంచారు.



## యూనివర్సల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినత్సవ వేడుకలు

తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త

స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల



కరస్పాండెంట్ టి.కె. ప్రసన్నన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, షీల్డ్‌లు అందజేశారు. హైస్కూల్ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా మనీషా, ప్రైమరీ విభాగంలో ఎం. రమాదేవి, ప్రీ ప్రైమరీ విభాగంలో వెంకటమ్మలను ఎంపిక చేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంఛార్జి ప్రిన్సిపాల్ యాకోబ్, ప్రోగ్రం కో-ఆర్డినేటర్ మోహన్, రమేష్, అరుణ, నాగమణి, సమత, సిరి, బీజాన్‌బి, కృష్ణవేణి, రోహిణి, శ్రావణి, లావణ్య, రాము, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం...**

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలభారతి, యూనివర్సల్ విద్యాలయంలో ఉపాధ్యాయులను సన్మానించారు. లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, వెంకట నారాయణరెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి, కోట శ్రీను, రెడ్డెం వెంకటరెడ్డి, దగ్గుల ప్రభాకరరెడ్డి, ఎం. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు దగ్గుల కమలా కరిరెడ్డి, వెంకట రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యవసరాల పంపిణీ

### జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కేగౌస్ ఉద్దీన్

కారేపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :

కారేపల్లి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్థిక



ఇబ్బందులతో సతమతమవుతున్న కారేపల్లిలోని 30 కుటుంబాలకు అండగా నిలిచారు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ గత వారం రోజు క్రితం కురిసిన వర్షాలకు నిరుపేద కటుంబాలకు చెందిన వృద్ధులు ఇబ్బంది పడుతుండడంతో గురువారం నిత్యావసర సరుకులు అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. దీంతోపాటులు బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన మాధవాచారికి కొంత ఆర్థిక సాయం అందజేశారు నిరుపేదలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గ్రహించి వారి కుటుంబలకు నిత్యావసరాలు అందజేసినట్లు గౌస్ ఉద్దీన్ తెలిపారు. మరో నాలుగు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# తోటమళ్ళ బాలయోగికి ఐటిడిఏ నగదు పురస్కారం

### -టీచర్స్‌డే రోజున అందజేసిన ఐటిడిఏ పీవో

### -భద్రాద్రిలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం ఐటిడిఏ పీవో బి.రాహుల్ ఐటిడిఏ గిరిజన విద్యార్థుల ప్రగతిపై 23 అంశాల్లో నిర్వహించిన రచన పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకులంలో చరిత్ర లెక్చరర్‌గా పనిచేస్తున్న తోటమళ్ల బాలయోగికి నగదు పురస్కారం లభించింది. గురువారం ఐటిడిఏ భవన్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఐటిడిఏ పీవో రాహుల్ చేతులమీదుగా బాలయోగి ఈ నగదు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో రాహుల్,గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి (ఆర్సీవో) నాగార్జునరావు, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి బాలయోగిని ప్రత్యేకంగా ప్రశంసించారు. భద్రాచలం ఐటిడిఏ గిరిజన ఇవద్యాసంస్థలలో (గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు) పనిచేస్తున్న దాదాపు 500 మందికి పైగా టీచర్స్, లెక్చరర్స్ ఈ పోటీలలో పాల్గొన్నారు. గత 25 యేళ్లుగా బాలయోగి విద్యా వ్యవస్థలో కొనసాగుతున్నారు.

**-రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో**

స్థానిక రాఘవ నిలయం నందు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు దారా బాలాజీరావు ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు జరిగాయి. పలువురు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులను క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి నూకల విద్యాసాగర్, ట్రెజరర్ వందవాసు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-భద్రాచలం డివిజన్ ప్రైవేటు స్కూల్స్ ఆధ్వర్యంలో**

స్థానిక రాఘవ నిలయం నందు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా భద్రాచలం డివిజన్ ప్రైవేటు స్కూల్స్ అధ్యక్షుడు పలివెల రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భద్రాచలం, బూర్గంపహాడ్, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరి అనుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, కిషోర్, బీఎన్ఆర్, రూపకేశవ్, మహాలక్ష్మి, రమేష్, చక్రధర్, సురేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## రాహుల్ విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చర్ల, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని రాహుల్ విద్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎల్.కే.జీ, యూ.కే.జీ, నర్సరీ విద్యార్థులు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి స్వయం బోధనలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వర్మరాజు హాజరై రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసివాళులు అర్పించారు. సమాజంలో గురువుల పాత్రను విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలు ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మీసాల మాధురి, శ్రావణి, లావణ్య, మౌనిక, జనార్ధన్, విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.



## ఎంపీ బలరాంనాయక్‌ను సన్మానించిన తెల్లం నరేష్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన మాజీ కేంద్రమంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్‌ను ఆదివాసీ టీపీసీసీ – ఆదివాసీ కాంగ్రెస్ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీతో పాటు స్వామి వారి దర్శనం చేసుకున్నారు.



# ముంపు బాధితులకు సహాయ చర్యలు పరిశీలన

### - రాష్ట్ర ఎస్టిఎం డైరెక్టర్ సురేష్‌బాబు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:

ముంపు బాధితులకు సహాయ చర్యలను రాష్ట్ర ఎస్పిఎం డైరెక్టర్ సురేష్‌బాబు గురువారం పరిశీలించారు. ఎస్పిఎం డైరెక్టర్ ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహ కల్ప కాలనీ,వాల్యాతండ, కాచిరాజుగూడెం, కస్నాతండ, తనగంపాడు, నాయుడుపేట, జలగంనగర్ , పెద్దతండ , కేబీఆర్‌నగర్‌ల్లో పర్యటించారు. బాధితుల ఇంటింటికి తిరిగి నష్ట వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందిన సహాయం గురించి అడిగి



తెలుసుకున్నారు. బియ్యం, నిత్యావసర వస్తువులు, ఇతరత్రా సహాయం అందినది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

